


నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

గురువారం 27-03-2025 పేజీలు 8

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం




## విశాఖ స్టీల్‌ప్లాంట్ ఇక ఖాళీ!

- మరింత తగ్గనున్న ఉద్యోగుల సంఖ్య
- ఒకేరోజు 1126 మంది పదవీ విరమణ
- పదవీకాలం పూర్తయిన వాళ్లు మరొక 100 మంది కూడా
- సందిగ్ధంలో ఉక్కు భవితవ్యం

(సూర్య ప్రతినిధి -విశాఖపట్నం)

విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఉద్యోగుల సంఖ్య మరింత తగ్గనుంది. ఈ ఒక్క రోజే 1126 మంది ఉద్యోగులు స్వచ్ఛంద పదవీ విరమణ చేస్తున్నట్టు సమాచారం. వీరితో పాటు మరో వందమంది పదవీ కాలం ఈ రోజుతో ముగిస్తోంది. ఇంత మంది ఉద్యోగులు ఒకేసారి పదవీ విరమణ చేయడం స్టీల్ ప్లాంట్ చరిత్రలో ఇదే మొదటిసారి. అయితే విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయడంలో భాగంగానే పెద్ద ఎత్తున ఉద్యోగుల్ని బయటకు పంపించేయడం జరుగుతోందని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. అయితే విశాఖ ఉక్కు ప్రైవేట్ పరం కాదని... రాష్ట్రంలోని టీడీపీ కూటమి ప్రభుత్వం వాదిస్తోంది. ప్రైవేటీకరణపై వస్తున్న వార్తల్ని కూడా ఫేక్ న్యూస్ కేటగిరీ కింద టీడీపీ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తోంది. కానీ నిన్నగాక మొన్న కూడా విశాఖ ఉక్కును ప్రైవేటికరణం చేసే విషయంలో వెనకడుగు లేదంటూ కేంద్రం స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. 2021 జనవరిలో నూటికి నూరు శాతం ఆర్ఎన్ఎల్ విశాఖ ఉక్కు పెట్టుబడులను ఉప సంహరిస్తూ కేబినెట్ కమిటీ తీర్మానించింది.

అయితే ఈ నెల 25న కూడా కేంద్రమే ఈ తీర్మానాన్ని వెనక్కి తీసుకోలేదని వెల్లడించింది. అంటే కేంద్ర విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేసే విషయంలో తన పని తను చేసుకుంటూ పోతోంది. కాని రాష్ట్ర నాయకులు మాత్రం ఈ విషయాన్ని మభ్య పరుస్తున్నారు. ఇప్పుడు ఈ భారీ స్వచ్ఛంద పదవీ విరమణల వల్ల విశాఖ ఉక్కు కర్మాగారం ఉత్పత్తి ఘోరంగా పడిపోయే ప్రమాదం వుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రపంచంలో గాని దేశంలో గాని ఒక టన్ను స్టీల్ ఉత్పత్తి కావాలంటే ఇద్దరు ఉద్యోగులు కార్మికులు ఉండాల్సి వుంది. కానీ విశాఖ ఉక్కులో ఇప్పటి వరకు ఆ పనిని ఒక్కరు మాత్రమే చేస్తున్నారు. ఇప్పుడు స్వచ్ఛంద పదవీ విరమణ వల్ల భారీగా ఉద్యోగులు వెళ్లిపోవడంతో విశాఖ ఉక్కులో టన్ను స్టీల్ ఉత్పత్తికి ఒక్కరు కూడా వుండని పరిస్థితి ఏర్పడింది. అంతేకాదు ఉక్కు భద్రతకు కూడా ప్రమాదం ఉంటుందని హెచ్చరికలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో విశాఖ ఉక్కు నడుస్తుందా? మూతపడుతుందా? అనే భయందోళనలు విశాఖ ప్రజల్లో చోటుచేసుకున్నాయి. కాగా సీజీఎం 33, సీనియర్ మేనేజర్ 208, మేనేజర్ 17, డిప్యూటీ మేనేజర్ 23, అసిస్టెంట్ మేనేజర్ 13, ఎగ్జిక్యూటివ్స్ 493, జనరల్ ఫోర్మన్ 523, ఇతరులు 110, నాన్-ఎక్స్ 633 మంది అంటే మొత్తం వీఆర్ఎస్ ఉద్యోగులు సంఖ్య 1126గా ఉన్నట్లు తెలుస్తుంది.

## నువ్వొస్తానంటే.. నేనొద్దంటాను..!

- అంతుబట్టని టీడీపీ నేతల తీరు
- వైసీపీ కార్పొరేటర్ల చేరికకు రెడ్ సిగ్నల్
- శేణులకు మింగుడుపడని వైనం
- కార్పొరేషన్ పీఠం కలగా మిగిలే ప్రమాదం

**విజయనగరం టౌన్ , మార్చి 26 , మేజర్ న్యూస్ :** అదేంటో.., విజయనగరం పట్టణ టీడీపీ నేతల తీరు ఎవరికీ ఓ పట్టాన అర్థంకాదు. అందని దానికి ఆరాటపడుతూ, అందివచ్చిన అవకాశాన్ని చేజార్చుకుంటుంటారు. తరచిచూస్తే ఇందుకు ఎన్నో ఉదాహరణలు. వాటి గురించి చెప్పుకోవాలంటే నలభయ్యేళ్ళ చరిత్రను తవ్వితీయాలి కాబట్టి, నేరుగా ప్రస్తుత విషయానికి వద్దాం. కూటమి రాష్ట్రంలో అధికారంలో ఉన్నా విజయనగరం పట్టణంలో (తరువాయి 2వ పేజీలో)



## వీఎంఆర్డీఏ కి చెందిన దుకాణాల్లో అగ్ని మాపక పరికరాలు తప్పనిసరి

### వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్






**విశాఖపట్నం, మార్చి 26, మేజర్ న్యూస్:** వీఎంఆర్డీఏకి చెందిన దుకాణాల్లో, వాణిజ్య సముదాయాల్లో తప్పనిసరిగా అగ్ని మాపక పరికరాలు అమర్చాలని వీఎంఆర్డీఏ కి ఛైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. బుధ వారం (తరువాయి 2వ పేజీలో)

## జిల్లాల సమగ్రాభివృద్ధికి ప్రణాళిక

### రెండో రోజు కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు






**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 26, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రతి జిల్లా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. రెండో రోజు కలెక్టర్ల సదస్సులో జోన్-1 పరిధిలోని ఆరు జిల్లాలపై సీఎం సమీక్షించారు. కలెక్టర్ల నుంచి 2025-26 యాక్షన్ ప్లాన్ ను తీసుకున్న సీఎం.. జిల్లాస్థాయిలో పాలనపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా టూరిజం రంగంపై ఎక్కువ దృష్టి పెట్టాలని సీఎం కోరారు. తాను 30 ఏళ్లుగా పర్యాటకాభివృద్ధి కోసం మాట్లాడుతున్నానని, అప్పుడు తన మాటలను అర్థం చేసుకోని కమ్యూనిస్టులు కూడా ఇప్పుడు (తరువాయి 2వ పేజీలో)

# వ్యవసాయ, అనుబంధ రంగాల్లో 16.63 శాతం గ్రోత్ రేట్ లక్ష్యం

- భోగాపురం విమానాశ్రయం పనులు 70 శాతం పూర్తి
- రెండు రోజుల కలెక్టర్ల సదస్సులో జిల్లా ఏడాది ప్రణాళికల పై వివరించిన కలెక్టర్ అంబేద్కర్



**విజయనగరం బ్యూరో, మార్చి 26, మేజర్ న్యూస్ :** వ్యవసాయ, అనుబంధ రంగాల్లో 16.63 శాతం గ్రోత్ రేట్ సాధించాలనే లక్ష్యం తో పని చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ కలెక్టర్ల సదస్సు లో తెలిపారు. జిల్లా అభివృద్ధికి 2025-26 ఆర్ధిక సంవత్సరానికి ప్రాధమిక రంగమైన వ్యవసాయం, ద్వితీయ రంగమైన పరిశ్రమలు , తృతీయ రంగమైన సేవల రంగాలలో వచ్చే ఏడాది లో సాధించవలసిన అభివృద్ధి పై అంచనాలను రూపొందించి, రెండు రోజుల కల్లెక్టర్ల సదస్సులో రెండవ రోజున పవర్ పాయింట్ ద్వారా కలెక్టర్ జిల్లా ప్రణాళికలను వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వ్యవసాయం, అనుబంధ రంగాల్లో 16.63 శాతం, పరిశ్రమల్లో 17.17 శాతం, సేవల రంగం లో 15.81 శాతం గ్రోత్ రేట్ ను సాధించాలని కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు వివరించారు.

జిల్లాలో 10 వేల హెక్టార్లలో వ్యవసాయాన్ని విస్తరించనున్నట్లు , ప్రకృతి వ్యవసాయాన్ని24,281 హెక్టార్ల లో, 2 వేల హెక్టార్లలో అదనంగా వేసవి పంటలు, నూనె గింజల సాగు లోనికి తేవడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీనివలన 0.92 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని అదనంగా సాధించదానికి, అలాగే పంటల వ్యయాన్ని 8 శాతం వరకు తగ్గించడానికి ప్రణాళికలు వేయడం జరిగిందన్నారు. అందుకోసం పంటల మార్పిడిని ప్రోత్సహించడం, పొలంబడి ద్వారా సాంకేతికత పై రైతులకు అవగాహన కలిగించడం చేస్తామన్నారు. అదే విధంగా ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని కూడా పెంచి, మామిడి , కొబ్బరి అభివృద్ధికి మార్కెట్ సౌకర్యాన్ని కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లైవ్ స్టాక్ యూనిట్లను పెంచి, పశు గ్రాసాన్ని 400 హెక్టార్ల వరకు విస్తరించాలని, సీజనల్ వ్యాధులను నిరోధించడానికి సాంకేతికతను వినియోగిస్తూ పాలు, గుడ్లు ఉత్పత్తిని పెంచడానికి ప్రణాళిక రూపొందించామని వివరించారు.

అదే విధంగా మత్స్య, ఆక్వా రంగాలలో ఉత్తమ , నాణ్యమైన చేప పిల్లలను సరఫరా చేసి, ప్రభుత్వ చేపల ఫారంలను బలోపేతం చేయడానికి, ఎప్పటికప్పుడు వ్యాధులను తనిఖీలు చేయడానికి ఆక్వా ల్యాబ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీనివలన జిల్లాలో 5 వేల మంది మత్స్యకారులకు లబ్ది జరుగుతుందని, సుమారు వెయ్యి మెట్రిక్ టన్నుల చేపలను ఉత్పత్తిని పెంచడానికి కృషి చేస్తున్నామని అన్నారు. బోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులు దాదాపు 70 శాతం పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. బోగాపురం విమానాశ్రయం నిర్మాణపనుల కారణంగా జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అవసరముందని ఈ డిమాండుకు తగ్గట్టు జిల్లాలో ఇసుక లభ్యతకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బోగాపురం విమానాశ్రయానికి దగ్గర్లో ఒక ఫైవ్ స్టార్ హోటల్ కూడా రాబోతోందన్నారు. జిల్లాను మ్యాంగో క్లస్టర్ జోన్ ఏర్పాటు చేసే ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో పైడితల్లి ఆలయం, రామతీర్థంలు పర్యాటక ఆధ్యాత్మిక క్షేత్రాలుగా అభివృద్ధి చేసి పర్యాకరంగంలోనూ జిల్లాలో ఆదాయం పెంచుతామన్నారు. భోగాపురం ఎయిర్పోర్ట్ అందుబాటులోకి వస్తున్న దృష్ట్యా ప్రత్యక్షం పరోక్ష ఉపాధి అవకాశాలు , ఆతిధ్య రంగం అభివృద్ధి లో భాగంగా వాణిజ్యం, హోటళ్ళు అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు.

# లక్ష్మీపురం పాఠశాల విద్యార్థులు ర్యాలీ

**భీమునిపట్నం, మార్చి 26, మేజర్ న్యూస్ :** భీమిలి మండలం, లక్ష్మిపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఇంగ్లీష్ మీడియం మోడల్ ప్రైమరీ పాఠశాలగా మార్చుటగాను, ప్రభుత్వ ఆదేశాలు మేరకు నూతన ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగం గా ప్రవేట్ పాఠశాలకు వెళ్లే పిల్లలను, 5 సంవత్సరాల గ్రూప్ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చమని ఇంటింటా ప్రచారం చేస్తూ, ప్రభుత్వ పాఠశాలలో గల సదుపాయాలను తల్లిదండ్రులు తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైస్ ఏం.




పి. పి. బోని బంగారు నాయుడు, ఏం.ఇ.ఓ.-1 శివ రాణి, పాఠశాల హెచ్.ఎం. ఇందుమతి, సిబ్బంది, సి.ఆర్. పి., ఎస్. ఏం. సి. ఛైర్మెన్, సభ్యులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

# నువ్వొస్తానంటే.. నేనొద్దంటాను..!

వైసీపీదే హవా. కారణం? నగరపాలక సంస్థ వారి గుప్పెట్లో ఉండడం. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇక్కడి 50 డివిజన్లలో 49 డివిజన్లలో విజయకేతనం ఎగురవేసి ఎదురేలేదనిపించింది వైసీపీ. కేవలం ఒకేఒక్క స్థానంతో టీడీపీ బొక్కబోర్లా పడింది. ఐతే, ఇప్పుడు టీడీపీ ఆధ్వర్యంలోని కూటమి అధికారంలో ఉంది. పట్టణంలో వైసీపీ నేతలపై కార్పొరేటర్లలో అసమ్మతి, అసంతృప్తి పెరుగుతోంది. వారి నియంతృత్వ పోకడలపై మండిపడుతున్నారు. వైసీపీ అధికారాన్ని కోల్పోయాక, కార్పొరేటర్లను ఆపార్టీ నేతలు పట్టించుకోవడం మానేశారు. సొంతపనులు చక్కబెట్టుకోడానికే వినియోగించుకుంటున్నారు. ఇది చాలా మంది కార్పొరేటర్లకు మనస్తాపానికి గురిచేస్తోంది. ముఖ్య నాయకులకు చెప్పుకున్నా ఫలితం కనిపించడం లేదు. 11నెలలుగా అనుభవిస్తున్న మానసిక సంఘర్షణ నుంచి బయటపడేందుకు వారు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే మెజారిటీ వైసీపీ కార్పొరేటర్లు టీడీపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. కొందరు సన్నిహిత టీడీపీ నేతల ద్వారా మనసులో మాటను అశోక్ బంగ్లా వర్గాలకు చేరవేస్తున్నారు. కానీ, అదేం వింతోగానీ, అట్నుంచి ఉలుకూపలుకు లేదు. ఒకటికి రెండుసార్లు రిమైండ్ చేస్తున్నా అదేతీరు. నిజానికి, 25 మంది వరకు కార్పొరేటర్లు టీడీపీలోకి వస్తే మేయర్ పీఠం ఆపార్టీ కైవశం అవుతుంది. కానీ, అశోక్ బంగ్లా వర్గాలు ఎటూ తేల్చడంలేదు. మరోవైపు, రాష్ట్రంలో అధికారంలో ఉన్నామన్న మాటేగానీ నగరపాలక సంస్థలో చిన్న పని కూడా చేయించుకోలేకపోతున్నామని టీడీపీ శ్రేణులు 10 నెలలు నుంచీ గోడు పెడుతున్నా పట్టించుకునే వారే పార్టీలో కనిపించడం లేదు. మరోవైపు, కమిషనర్ నల్లనయ్య తెలుగుదేశం కేడర్ కు కొరకరాని కొయ్యిలా మారారు. ఏకై వచ్చి మేకులా మారారని నాయకులు వాపోతున్నారు. అధికారంలో ఉండీ ఈ కర్మ ఏమిటని అంతర్గత సంభాషణల్లో నిట్టూర్చుతున్నారు. కార్పొరేషన్ పై టీడీపీ జెండా ఎగురవేయడమే అన్నింటికీ సమాధానంగా సర్దిచెప్పుకుంటున్నారు. ఇలాఉంటే, వచ్చే స్థానిక ఎన్నికల్లోనూ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు వైసీపీ ఇప్పట్నుంచే పావులు కదుపుతుంటే టీడీపీ పెద్దలకు చీమకుట్టినట్టు లేదు. అంతేనా, తమ చేతగానితనానికి సిగ్గుపుట్టడంలేదు. అధికారంలోకి వచ్చి ఏడాదవుతున్నా పట్టణంలో పార్టీ పట్టు పెంచుకునే ప్రయత్నాలు కూడా చేయకపోవడం వారిలోని నిర్లక్ష్యానికి దర్పణం పడుతోంది. ఇప్పటికైనా, అశోక్ బంగ్లా వర్గాలు మేలుకోకపోతే నగరపాలక సంస్థను మరోసారి చేతులారా వైసీపీకి అప్పగించడం తథ్యమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# జిల్లాల సమగ్రాభివృద్ధికి ప్రణాళిక

టూరిజంపై తనతో ఏకీభవిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. నిన్న తెలంగాణ అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడిన విషయాన్ని చంద్రబాబు ప్రస్తావించారు. ఉత్తరాంధ్రలో ముఖ్యంగా విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో పర్యటకాభివృద్ధిపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. ఉత్తరాంధ్రతోపాటు రాష్ట్రంలో కాస్మోపాలిటిన్ సిటీగా వృద్ధి చెందుతున్న విశాఖలో కనీసం ఐదు వేల హోటల్ గదులు అందుబాటులో ఉండాలని సీఎం సూచించారు. అదేవిధంగా అనకాపల్లి, అరకు ప్రాంతాల్లో కూడా అధునాతన వసతులతో పర్యాటకులకు ఆతిథ్యం కల్పించాలని కలెక్టర్లకు నిర్దేశించారు. కొత్తగా ఏర్పడిన అనకాపల్లి, అల్లూరి, పార్వతీపురం మన్యం జిల్లాల్లో కలెక్టరేట్లతోపాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని తెలిపారు. పాత జిల్లా కేంద్రాలతో సమానంగా కొత్త జిల్లా కేంద్రాలు, జిల్లాలు అభివృద్ధి చెందాలని సీఎం సూచించారు. అల్లూరి జిల్లాను పూర్తిగా సేంద్రియ సేద్యం దిశగా ప్రోత్సహించాలని, విశాఖ, అనకాపల్లి జిల్లాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందేలా కలెక్టర్లు యాక్షన్ ప్లాన్ అమలు చేయాలన్నారు. ఇప్పటికే అనకాపల్లి జిల్లాకు భారీ పరిశ్రమలు వస్తున్నాయని, ఈ పరిశ్రమల్లో పనిచేసేవారికి వసతి సమస్య రాకుండా ఇళ్ల నిర్మాణాలను కూడా ప్రోత్సహించాలని సీఎం సూచించారు.

**తలసరి ఆదాయంలో విశాఖ ఫస్ట్.. శ్రీకాకుళం లాస్ట్**

తలసరి ఆదాయంలో విశాఖ జిల్లాలో రాష్ట్రంలోనే తొలి స్థానంలో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. రాష్ట్ర సగటు కన్నా విశాఖ ఎక్కువ తలసరి ఆదాయం సాధిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. విశాఖ తర్వాత అనకాపల్లి, అల్లూరి జిల్లాలు నిలుస్తున్నాయన్నారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లా తలసరి ఆదాయంలో బాగా వెనకబడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను ప్రోత్సహించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

**వీఎంఆర్డీఏలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్**

వచ్చే ఏడాదిలోగా నియోజకవర్గానికి ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్లను సూచించారు. లక్ష మంది పారిశ్రామిక వేత్తలు, వన్ ఫ్యామిలి-వన్ ఎంటర్ ప్రెన్యూర్ అనే లక్ష్యాలతో ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం వెల్లడించారు. విశాఖలో ఏర్పాటు చేయనున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఇందుకోసం వీఎంఆర్డీఏ భవనాలను సిద్ధం చేసినట్లు విశాఖ జిల్లా కలెక్టర్ చెప్పడంతో వచ్చేనెలలో ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విశాఖ నగరానికి కావాల్సిన కూరగాయలు అనకాపల్లి, అల్లూరి జిల్లాల నుంచి పంపేలా కలెక్టర్లు ప్రణాళిక రచించాలని సీఎం సూచించారు. అదేవిధంగా అల్లూరి జిల్లాలో ఆదివాసీలకు సమస్యగా మారిన ఆధార్ కార్డులను త్వరలో పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లక్ష మంది గిరిజనులు, 35 వేల మంది పిల్లలకు ఆధార్ కార్డులు లేని విషయాన్ని గుర్తించిన సీఎం చంద్రబాబు వెంటనే వారికి ఆధార్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# అగ్ని మాపక పరికరాలు తప్పనిసరి

ఉదయం సెంట్రల్ పార్క్ ఎదురుగా వి ఎం ఆర్ డి ఎ కి చెందిన షాప్ 14లో అగ్నిప్రమాదం జరిగిన సంఘటన గురించి తెలుసుకున్న చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, వి ఎం ఆర్ డి ఎ కార్యదర్శి మురళీ కృష్ణ, కార్యనిర్వహక ఇంజనీర్ రామరాజు తో కలిసి సందర్శించారు. ప్రమాద తీవ్రత ను అడిగి తెలుసుకున్నారు. ఇకపై వి ఎం ఆర్ డి ఎ కి చెందిన అన్ని షాప్ ల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పర్యాటక ప్రదేశాల్లో ఉన్న షాపుల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అన్నింటిలో కూడా అగ్ని మాపక పరికరాలు ఎట్టిపరిస్థితుల్లో ఉంచాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకోవాలని, అవసరమైతే నోటీసులు జారీ చేసి జరిమానా విధించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆయన తో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలి

**కురుపాం, మార్చి 26, మేజర్‌న్యూస్:**
కురుపాం మండలం మొండెంఖళ్ళు పీహెచ్సీ పరిధిలో పోరండంగూడ గ్రామంలో బుధవారం కంటైనర్ ఆసుపత్రిని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే జగదీశ్వరి ప్రారంభించారు.ఆమె మాట్లాడుతూ...మారుమూల గిరిజన ప్రాంతాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని ఉద్దేశంతో



ఈ సేవలు అందిస్తున్నామన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నినాదంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కొనియాడారు. కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో సహాయక పోస్టులు



**కురుపాం, మార్చి 26, మేజర్‌న్యూస్:**
కురుపాం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో కురుపాం మండలంలో PMJANMAN లో కొత్తగా మంజూరైనటువంటి 6 అంగన్వాడి కేంద్రాల్లో సహాయక పోస్టులను సెలెక్ట్ అయిన అభ్య ర్థులకు ఐ సి డి ఎస్. పి ఓ కె. విజయ్ గౌరి చేతుల మీదగా నియమక పత్రాలు అందజేశారు.

# బెట్టింగ్ నిర్వాహకులపై నిఘా

## - బొబ్బిలి రూరల్ సీఐ నారాయణరావు

**రామభద్రపురం, మార్చి 26 (మేజర్.న్యూస్)**
మండలంలో యువత క్రికెట్ బెట్టింగ్లకు పాల్పడుతుందనేవాటిపై పూర్తి నిఘా ఏర్పాటు చేశామని బొబ్బిలి రూరల్ సీఐ కే.నారాయణరావు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్లో బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ కావడంతో చాలా గ్రామాల్లో యువత ఈ బెట్టింగ్లకు అలవాటుపడి ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. క్రికెట్ బెట్టింగ్ల వలన చాలా కుటుంబాలు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వీటిని నిరోధించడానికి తాము చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే గ్రామాల్లో బెట్టింగ్ వేస్తున్నవారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, వారిపై కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరిం చారు. అలాగే మాదకద్రవ్యాలపై కూడా యువతకు సంకల్పం కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. యువత ఎక్కువగా మద్యం, గంజాయికి అలవాటుపడి మంచి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా చేసినా, వినియోగించినా పెద్ద ఎత్తున కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ వెలమల ప్రసాదరావు కూడా పాల్గొన్నారు.

# పాస్ పోర్టు సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే



**అరకులోయ, మార్చి 26, మేజర్ న్యూస్:**
అరకులోయ పార్లమెంట్,అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో గల పోస్టాఫీసు పాస్ పోర్టు సేవా కేంద్రాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం అన్నారు.స్థానిక పోస్టాఫీసు పాస్ పోర్టు సేవ కేంద్రంలో ఎమ్మెల్యే అధికారుల నుంచి బుధవారం పాస్ పోర్టు క్లియరెన్స్ సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు రేగం.మత్స్య లింగం మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉన్న పోస్టాఫీసు పాస్ పోర్టు సేవా కేంద్రాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో పాస్ పోర్టు సేవా కేంద్రం అందుబాటులో లేకపోవడంతో వ్యయప్రయాసాలకోర్చి సుదూర ప్రాంతాలైన విశాఖపట్నం,హైదరాబాదు వంటి మహానగరాలకు వెళ్ళవలసి వచ్చేదని ఆయన చెప్పారు.ప్రస్తుతం అటువంటి పరిస్థితులు లేని కారణంగా గిరిజనులు అతి సులువుగా కొద్ది రోజుల్లోనే పాస్ పోర్టు సర్టిఫికెట్ను చేయించుకోవచ్చున్నారు.పాస్ పోర్టు కోసం దరఖాస్తు చేసుకున్న అతి తక్కువ రోజుల్లో విచారించి అవసరమైన సర్టిఫికెట్ అందజేస్తుండడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.దరఖాస్తుదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సులభంగా పాస్ పోర్టు సర్టిఫికెట్ లభ్యమవుతుండడం ఆనందదాయకమన్నారు.ఈ ఏడాది జనవరి 22వ తేదీన ప్రారంభమైన పోస్టాఫీసు పాస్ పోర్టు సేవా కేంద్రం రెండు నెలల కాల వ్యవధిలో వందలాదిమందికి పాస్ పోర్టు సర్టిఫికెట్లు జారీ చేయడాన్ని బట్టి ఈ సేవా కేంద్రం సిబ్బంది చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూ వినియోగదారులకు విశిష్ట సేవలు అందజేస్తున్నట్టు తెలుస్తోందని శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాస్ పోర్టు సేవా కేంద్రం మేనేజర్ నితీష్ కుమార్, స్థానిక ఐపిఓ వి.లక్ష్మికిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవీణ్‌కు పాస్టర్స్ ఘన నివాళి



**అరకులోయ, మార్చి 26, మేజర్ న్యూస్:**
అంతర్జాతీయ సువార్తకులు,క్రైస్తవ మత బోధకులు పగడాల.ప్రవీణ్ మరణించడం పట్ల అరకులోయ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ బుధవారం ఘన నివాళులర్పించింది.అరకులోయ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు అత్యవసరంగా సమావేశమై క్రైస్తవ మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.కొవ్వొత్తులు వెలిగించి శాంతి చేకూర్చాలని కోరుతూ పగడాల.ప్రవీణ్ మృతి చెందడం పట్ల శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగాస్థానిక యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు రెవరెండ్ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ రెవరెండ్ బి.ఈ. సంజీవకుమార్ మాట్లాడుతూ ప్రవీణ్ కుటుంబానికి సహాయ సహకారాలు అందించి ఆదరించాలని క్రైస్తవ విశ్వాసములకు పిలుపునిచ్చారు.

# పిల్లలు యొక్క పోషణ, సమగ్ర అభివృద్ధికి కృషి



**కురుపాం, మార్చి 26, మేజర్‌న్యూస్:**
కురుపాం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి శ్రీమతి కె. విజయ గౌరీ గారి ఆధ్వర్యంలో మార్చి24వ తేదీ నుంచి 26 వరకు పోషణ భీ పడాయి భీ కార్యక్రమం ను స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో అంగన్వాడి కార్యకర్తలకి బాలిక విద్య ఆరోగ్యం పౌష్టికాహారం మరియు నవచేతన (0-3) సంవత్సరాల్లోపు పిల్లలు కి మేధాశక్తి ప్రేరణ కల్పించడము (3 - 6) సంవత్సరాలోపు పిల్లలకి ఆదార్ శీల 5 అభివృద్ధిల ప్రాముఖ్యత మరియు ప్రత్యేక అవసరాల గల పిల్లలను ఎలా గుర్తించాలి, రెఫరల్ ఎలా ఇవ్వాలి వారి గల చట్టాలు - హక్కులు గురించి మరియు వికలాంగుల హక్కుల చట్టం 2016 పైనఅంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ ఇవ్వటం జరిగింది .. ఈ యొక్కశిక్షణ అనంతరం కార్యకర్తలు వారి యొక్క కేంద్రాల్లో అమలు చేసి పిల్లలు యొక్క పోషణ మరియు సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ప్రాజెక్ట్ అధికారిణి విజయ గౌరీ గారు చూసించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ భవాని,జానకి , గౌరి, శ్రావణి, విజయగౌరి మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# సారా తయారు చేస్తే సంక్షేమ పథకాలు నిలుపుదల చేస్తాం

**రామభద్రపురం, మార్చి 26 (మేజర్.న్యూస్)**
గ్రామీణ ప్రాంతాల్లో నాటుసారా తయారు చేసిన వారిపై ఉక్కుపాదం మోపుతామని బొబ్బిలి ఎక్సైజ్ సీఐ పి.చిన్నంనాయుడు తెలిపారు. మండల రెవెన్యూ కార్యాలయంలో బుధవారం నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా మాట్లాడారు. సారా రహిత ఆంధ్రప్రదేశ్ను తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కంకణం కట్టుకుందని, ఈ దిశగా అందరూ సారా నిర్మూళనకు కృషి చేయాలన్నారు. మండలంలోని ఎంపీడీవో, తహసీల్దార్, ఎస్ఐ, ఎక్సైజ్ అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేశామని, వీరందరి సహకారంతో సారాను నిర్మూలిస్తామని తెలిపారు. ఇప్పటికే జోగిందొరవలస, కర్రిందొరవలస గ్రామాల్లో సారా తయారీ జరుగుతున్నట్టు తమదృష్టికి వచ్చిందని, ఈ గ్రామాల్లో పెద్ద ఎత్తున అవగాహనా సదస్సులు నిర్వహిస్తామన్నారు. సారా వినియోగం వల్ల ఆరోగ్యం నష్టపోవడమే కాకుండా మెదడుపై ప్రభావం చూపుతుందని, కావున ప్రతీ ఒక్కరూ సారాకు దూరంగా ఉండాలని కోరారు.

# వాటర్ గ్రిడ్డును పరిశీలించిన ఆర్డివో

**మెలియాపుట్టి. మార్చి 26. మేజర్ న్యూస్ :**
మెలియాపుట్టి లో వాటర్ గ్రిడ్డును, ఏకలవ్య పాఠశాలను టెక్కలి ఆర్డిఓ. కృష్ణమూర్తి బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఏకలవ్య పాఠశాల కాంపౌండ్ వాల్ గెట్ ఏర్పాటు చేసి భవిష్యత్తులో వాటర్ గ్రిడ్ కు మెంటేనెన్స్ నిర్వహణకు అవకాశం కల్పించాలన్నారు. వాటర్ గ్రిడ్ నుండి ఏకలవ్య పాఠశాల విద్యార్థులకు మంచినీటి సరఫరా చేయాలన్నారు. ఎనర్జీయ నిధులతో వాటర్ గ్రిడ్ వరకు సిసి రోడ్డు ఏర్పాటు చేయాలన్నారు. తాసిల్దార్ బి పాపారావు, సీనియర్ అసిస్టెంట్ జగన్ మోహన్ రావు సర్వేయర్ శ్యామలరావు, అధికారులు ఉన్నారు.



# పెద్ద పద్మాపురంలో పశువులకు వ్యాధినిరోధక టీకాలు

<u>మెలియాపుట్టి. మార్చ్ 26. మేజర్ న్యూస్ :</u>

పశువుల్లో వ్యాధి నిరోధక టీకాల పట్ల పశు పోషకులు అవగాహన కలిగి ఉండాలని పాతపట్నం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు అన్నారు. బుధవారం మెలియాపుట్టి మండలంలో పెద్దపద్మాపురంలో జరుగుతున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలానుగుణంగా ప్రభుత్వం చేపడుతున్న వ్యాధి నిరోధక టీకాలను పశుపోషకులు అందరూ ఉపయోగించుకోవాలన్నారు. గాలికుంటు వ్యాధి వలన రైతు ఆర్థికంగా నష్టపోతాడని అటువంటి వ్యాధి రాకుండా ముందస్తుగా ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు చెప్పారు. మండలంలో మూడు బృందాలు ఈ టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మండలంలో 13650 పశువులకు టీకాలు లక్ష్యం కాగా ఇప్పటివరకు 1286 0 పశువులకు టీకాలు వేసినట్లు చెప్పారు. నాలుగు మాసాలు దాటిన ప్రతి పశువుకు ఈ గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని చెప్పారు. నాలుగు మాసాలు దూడలకు ఒకసారి వ్యాక్సిన్ వేసి మళ్లీ నెల రోజుల తర్వాత బూస్టర్ డోసు వేయ నున్నట్లు చెప్పారు .ఇది కాకుండా నాలుగు మాసాలు దాటిన ఆడదూ డలకు బ్రూసిల్లా టీకాలు కూడా వేస్తున్నట్లు చెప్పారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి మాలతీ శ్రీధర్ , లక్ష్మీనారాయణ ,పశు వైద్య సిబ్బంది సంపత్ ,వీరమ్మ, చలపతి, గణపతి ,కే గణపతి తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాడులో వైభవంగా అచ్చన్న జన్మదిన వేడుకలు

<u>సంతబొమ్మాళి, మర్చి 26,మేజర్ న్యూస్ :</u>

మండలంలో మర్రిపాడు లో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు సర్పంచ్ ప్రతినిధి అట్టాడ రాంప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు జన్మదిన వేడుకలు అత్యంత జన సమూహం మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ అచ్చం నాయుడు జనాధారణ కలిగిన నాయకుడని టెక్కలి నియోజకవర్గం అభివృద్ధి శ్రీకాకుళం జిల్లా చరిత్రను తిరగరాసే ఘనత



కింజరాపు కుటుంబం ద్వారా సాధ్యమని ఆయన పుట్టినరోజు వేడుకలు మన గ్రామంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అచ్చం నాయుడు జన్మదిన వేడుకలలో చిన్నారులు అత్యధికముగా చేరి చిన్నారుల కేరింతల నడుమ జై తెలుగుదేశం జై అచ్చన్న అంటూ జరిగిన జన్మదిన వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మర్రిపాడు గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోర్టు వాహనాలు స్థానికులు అడ్డగింత



<u>కోటబొమ్మాళి, మార్చి 26, మేజర్ న్యూస్:</u>

స్థానిక కొత్తపేట కొండ సమీపంలో బుధవారం పోర్టు వాహనాలను స్థానిక టిప్పర్ల అసోషియేషన్ అద్యక్షుడు మంచాల కేశవరావు ఆద్వర్యంలో అసోషియేషన్ సభ్యులు, వాహన దారులు అడ్డుకున్నారు. స్థానిక వాహనాలను పోర్టు యాజమాన్యం పక్కన పెట్టి బయట ఎక్కడనుంచో తెచ్చి వాహనాలను వినియోగించి ఇక్కడ గ్రావెల్, ఇసుక రవాణాలు చేస్తున్నాయని వారు ఆందోళన చేశారు. లక్షలాది రూపాయిలు వెచ్చించి వాహనాలు కొనుగోలు చేసి ఉంటే మాకు ఉపాధి కల్పించకుండా ఎక్కడనుంచో వాహనాలు తీసుకువచ్చి బయటవారికి ఉపాధికల్పిస్తున్నారని వారు అవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం ప్రజాప్రతినిధులకు, పోర్టు యాజమాన్యంకు చెప్పిన పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. ఇప్పటికైన స్థానిక వాహనాలు వినియోగించి ఈ ప్రాంత ప్రజలకు ఉపాధికల్పించాలని, అప్పటి వరకు గ్రావెల్, ఇసుక రవాణాలను నిలుపుదల చేయాలని అసోషియేషన్ హెచ్చరించింది.

# ఆమె జీవితం..రామకోటికి అంకితం

### సుమారు పుష్కర కాలం వ్రాసిన రామకోటి కృష్ణ కుమారి



<u>తెర్లాం మార్చి. 26(మేజర్ న్యూస్)</u>

మండల పరిధిలోని టెక్కలి వలస గ్రామానికి చెందిన మాడుగుల కృష్ణ కుమారి సుమారు పన్నెండేళ్ళు పాటు రామకోటి వ్రాసి ఆ శ్రీ రామునికి అంకితం చేసి ఔరా అనిపించారు 2012 ఏప్రిల్ 17 న ప్రారంభించి 2024 జనవరి 12 కి పూర్తి చేశారు. . ఈ ప్రాంతంలో నే ఎవరూ చేయలేని సాహసం చేసి అందరి మనసులను ఆకట్టుకున్నారు. మాడుగుల చిన్న బాబు సరస్వతి దంపతులకు పుట్టిన ఆమె జీవితం దన్యమైందని ఆమె నీ పలు గ్రామాల ప్రజలు హర్షం ప్రకటించారు.. ఈ సందర్భంగా ఆ గ్రామ పెద్దలు ఓలేటి జగ్గారావు అధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పుష్కర కాలం ఆమె అదే ధ్యానం తో వ్రాసిన రామకోటి పుస్తకం ఆ దేవుని సన్నదిలో ఉంచి అంకితం చేసిన ఆమె జీవితం ధన్యం కావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఆ గ్రామ పెద్దలు ఆమె వ్రాసిన రామకోటి పుస్తకం అంకితం ఇచ్చిన ఆమెను కొనియాడారు. కార్యక్రమంలో వారితో పాటు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు

## ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

### పార్టీ సభ్యత్వ కార్డు పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

<u>సారవకోట మండలం, మార్చి 26, మేజర్‌న్యూస్:</u>

ఈ రోజు అడ్డపనస పార్టీ కార్యాలయంలో పార్టీ సభ్యత్వ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పార్టీ సభ్యత్వం యొక్క విశిష్టతను పార్టీ సభ్యులకు వివరించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి సారవకోట మండలంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను కార్యక్రమాలు గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలని కోరారు.ముందుగా రాష్ట్ర మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు గారి జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన గారు మరియు సారవకోట మండలం ముఖ్య నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ , యూనిట్ ఇంచార్జలు, బూత్ ఇంచార్జిలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజనులు మూఢనమ్మకాలను విడనాడాలి

<u>అరకులోయ, మార్చి 26, మేజర్ న్యూస్:</u>

సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న ఈరోజుల్లో గిరిజనులు మూఢనమ్మకాలను విడనాడాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు త్రిమూర్తులు రెడ్డి,అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్,అనంతగిరి మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాస్ కోరారు.అరకులోయ మండలంలోని లోతేరు పంచాయతీ పరిధిలోకి వచ్చే డుంబ్రిగుడ మారుమూల గ్రామానికి చెందిన అడారి



డొంబు అనే గిరిజనుడిని అదే గ్రామానికి చెందిన కొంతమంది గిరిజనులు సజీవ దహనం చేసిన నేపథ్యంలో జన విజ్ఞాన వేదిక గిరిజనులకు మూఢనమ్మకాలపై అవగాహన కల్పించాలని నిర్ణయించింది.దీంతో పోలీసుల సహకారంతో లోతేరు పంచాయతీ కేంద్రంలో జన విజ్ఞాన వేదిక బుధవారం మూఢనమ్మకాలపై గిరిజనులకు, విద్యార్థులకు అవగాహన కల్పించి చైతన్యపరిచింది. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు శ్రీరాములు గిరిజన ప్రాంతంలో జరుగుతున్న చిల్లంగి,చేతబడి వంటి మూఢనమ్మకాలపై,మోసాలపై,నాటు వైద్యంపై వివిధ రకాల మ్యాజిక్ షో ద్వారా అవగాహన కల్పించారు.వ్యాధుల బారిన పడినప్పుడు ఆసుపత్రులను ఆశ్రయించాలని,గ్రామాల్లో ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కలుషిత నీటిని వినియోగించకుండా కాచి వడగట్టిన నీటిని మాత్రమే ఉపయోగించాలని, నిల్వపదార్థాలను భుజించరాదని వివరిస్తూ ఆరోగ్య సూత్రాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుబాయి కళావతి, జన విజ్ఞాన వేదిక సభ్యుడు, డిగ్రీ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ శోభన్ బడ్ నాయక్, పాస్టర్ ఇసాక్, పెసా కమిటీ ఉపాధ్యక్షుడు కిల్లో.రామన్న, గ్రామ రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు,అగ్రికల్చర్ అసిస్టెంట్ తాతబాబు, గ్రామ పెద్దలు,విద్యార్థులు పాల్గొన్నారు.

### ఘనంగా మంత్రి అచ్చం నాయుడు

# జన్మదినోత్సవ వేడుకలు

<u>మెలియాపుట్టి. మార్చి 26. మేజర్ న్యూస్ :</u>

రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మార్కెటింగ్,పశుసంవర్ధక శాఖ, డైరీ డెవలప్మెంట్ మరియు మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చంనాయుడు జన్మదినోత్సవ వేడుకలు మెలియాపుట్టి రాజావీదిలో మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనపాన.రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రోగులకు పండ్లు,రొట్టెలు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెలియాపుట్టి మండల సభ్యులు గూడ. ఎండయ్య , గోక మోహనరావు, ఏ .కోదండరావ్, చక్రి, మజ్జి వీరన్న, నక్కల సీతయ్య, గౌరీస్ తదితరులు పాల్గొన్నారు.అలాగే టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ సలాన మోహనరావు ఆధ్వర్యంలో మెలియాపుట్టి మూడు రోజుల జంక్షన్ వద్ద మంత్రి అచ్చం నాయుడు జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంబాల వెంకటరావు, బైరి సింగ్ లక్ష్మీనారాయణ, దినకర్, తదితరులు పాల్గొన్నారు.మండలంలో తెలుగుదేశం పార్టీలో గ్రూపుల గోల మొదలయ్యింది. అందరూ నాయకులు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు నాయకత్వాన్ని బలపరుస్తూ రెండు వర్గాలుగా విడిపోయి మంత్రి అచ్చం నాయుడు జన్మదినోత్సవ కార్యక్రమాలు నిర్వహించడంతో పలువురు పలు విధాలుగా చర్చించుకుంటున్నారు.





## అంగన్వాడి కేంద్రాలు బోధనాభ్యసన
# కేంద్రాలుగా తీర్చిదిద్దాలి
### - సిడిపిఓ హైమావతి



**కోటబొమ్మాళి, మార్చి 26, మేజర్ న్యూస్:**
మండలంలో గల అన్ని అంగన్వాడీ కేంద్రాలను బోధనాభ్యసన కేంద్రాలుగా తీర్చిదిద్దాలని కోటబొమ్మాలి ఐసిడిఎస్ సిడిపిఓ చింతాడ హైమావతి అన్నారు. ఆమె బుధవారం సంతబొమ్మాలి మండలం పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె  ఈ నెల 24 నుంచి 26 వరకు పోషణ్ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమం ద్వారా అభ్యసన సాధనాలు ప్రాముఖ్యత, అభ్యసన సామాగ్రి తయారు చేయడం, పిల్లల్లో వివిధ రకాల అభివృద్ధులు, పిల్లల్లో పోషకాహార ప్రాధాన్యత పై అవగాహనా కలిగించారు. అంగన్వాడీ కార్యకర్తలకు సామర్థ్యాన్ని మెరుగు పరుచటమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమన్నరు. కార్యక్రమంలో సూపర్వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తూరులో సిరిపురం జన్మదిన వేడుకలు

**కొత్తూరు మార్చి 26(మేజర్ న్యూస్)**
మండల కేంద్రమైన కొత్తూరు లో మండల బీజేపీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ  జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయం లో సిరిపురం పేరున ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అభిమానులు, నేతలు మధ్య కేక్ ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. సిరిపురం అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లా లో పార్టీ అభివృద్ధి చెందుతుందని, ఆయన ఆధ్వర్యంలో జిల్లా లో పలు నియోజవర్గాల్లో చేరికలు పుంజుకొన్నాయని మండల పార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావు అన్నారు.సంధిగ్ధం లో ఉన్న పలువురు పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని ఆయన అన్నారు. ఆ తర్వాత స్థానిక సామాజిక ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు పండ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో బూరాడ భాస్కర రావు, చోడవరపు నరసింహమూర్తి, జాన్ కటారీ, దమయంతి, మంగాదేవి, సత్య, ఈశ్వరరావు, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపాడులో అంబరాన్ని అంటిన అచ్చన్న జన్మదిన వేడుకలు

**టెక్కలి, మార్చి 26(మేజర్ న్యూస్)**
ఈరోజు సాయంత్రం శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాలి మండలం మర్రిపాడు గ్రామపంచాయతీలో సంతబొమ్మాలి మండల మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు మరియు గ్రామ సర్పంచ్ ప్రతినిధి అట్టాడ రాంప్రసాద్ గారి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు జన్మదిన వేడుకలు అత్యంత జన సమూహం



మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ అచ్చం నాయుడు జనాధారణ కలిగిన నాయకుడని టెక్కలి నియోజకవర్గం అభివృద్ధి శ్రీకాకుళం జిల్లా చరిత్రను తిరగరాసే ఘనత కింజరాపు కుటుంబం ద్వారా సాధ్యమని ఆయన పుట్టినరోజు వేడుకలు మన గ్రామంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అచ్చం నాయుడు జన్మదిన వేడుకలలో చిన్నారులు అత్యధికముగా చేరి చిన్నారుల కేరింతల నడుమ జై తెలుగుదేశం జై అచ్చన్న అంటూ జరిగిన జన్మదిన వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మర్రిపాడు గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు  ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సంప్రదాయ భారతీయ క్యాలెండర్‌తో.. నూతన సంవత్సరాన్ని శుభప్రదంగా ఆరంభించండి

### - భగవద్గీత కేంద్రంగా 18 నెలల క్యాలెండర్ - సైకిల్ పూర్ అగరబత్తి ఎండీ అర్జున్ గంగ

**విశాఖపట్నం, మార్చి 26, మేజర్ న్యూస్:**
సంప్రదాయ భారతీయ క్యాలెండర్‌తో నూతన సంవత్సరాన్ని శభప్రదంగా ఆరంభించడానికి భగవద్గీత కేంద్రంగా విశిష్టమైన 18 నెలల క్యాలెండర్ రూపొందించామని సైకిల్ పూర్ అగరబత్తి ఎండీ అర్జున్ గంగ తెలిపారు. ఈ అద్భుతమైన క్యాలెండర్ ద్వారా భగవద్గీతలోని జ్ఞానాన్ని ఆధునిక తరాలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. రోజువారీ జీవిత సమస్యలకు స్పష్టత, వివేకాన్ని అందించేందుకు లక్ష్యంగా రూపొందించామని తెలిపారు. ఈ ప్రత్యేక క్యాలెండర్‌లో 18 అద్భుతమైన శ్రీకృష్ణుని చిత్రాలు కలవన్నారు. ఇవి తంజావూరు, మైసూరు, మధుబని, ఫడ్, పట్టచిత్ర, రాజస్థాని సూక్ష్మచిత్ర శైలులు సహా 13 భారతీయ సంప్రదాయ చిత్రకళా శైలులను ఉపయోగించి వేయబడినవన్నారు. ఈ క్యాలెండర్ 'అంధకారంలో ప్రకాశించే' ప్రత్యేకతను కలిగి ఉందన్నారు. దీని వల్ల భక్తులు పగలు, రాత్రి కృష్ణుని దర్శించుకునే అవకాశం పొందుతారన్నారు. భగవద్గీత శాశ్వతమైన బోధనలు జెన్ జెడ్, జెన్ ఆల్ఫాతో పాటు ఈ రోజున జీవిస్తున్న ప్రతి ఒక్కరికీ అర్జునుని కాలం (5000 సంవత్సరాల క్రితం) ఎంత ప్రాముఖ్యత కలిగి ఉన్నాయో? అంతే ప్రాముఖ్యత కలిగి ఉన్నాయన్నారు. భవిష్యత్తులోనూ అవి మారవన్నారు. అయితే, ఆధునిక జీవనశైలిలో మన జీవితాల్లో భగవద్గీత లోతులను అధ్యయనం చేయడానికి సమయం కేటాయించడం సవాలుగా మారిందన్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా 18 అధ్యాయాల సారాన్ని 18 సరళమైన వాక్యాలలో దైనందిన జీవితానికి ప్రయోజనకరమైన మార్గదర్శకత్వాన్ని అందించామని తెలిపారు. శ్రీకృష్ణుని 18 అద్భుత చిత్రాలు నిత్య అందం, భక్తి, ప్రేరణకు మూలాధారంగా నిలుస్తాయని పేర్కొన్నారు. మన జీవితాల్లో వేగాన్ని తగ్గిస్తూ, భగవద్గీత పవిత్రత మన గుండెల్లో నింపగలుగుతుందనే విశ్వాసంతో ఈ ప్రత్యేక క్యాలెండర్‌ను అందించామన్నారు. ఈ భగవద్గీత క్యాలెండర్ కేవలం క్యాలెండర్ మాత్రమే కాదని, జీవించడానికి ఒక మార్గదర్శిని అన్నారు. భక్తుల కోసం దైనందిన ఆధ్యాత్మిక ప్రేరణకు cycle.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# లోతుగెడ్డ ఆధ్వర్యంలో అచ్చన్న జన్మదిన వేడుకలు

**కొత్తూరు మార్చి 26(మేజర్ న్యూస్)**
మండల పరిషత్ నేత దేశం పార్టీ నాయకులు లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ, సహకారశాఖ మరియు మార్కెటింగ్ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు మండల ప్రధానకేంద్రం కొత్తూరులో ఆయన స్వగృహం లో ఘనంగా నిర్వ హించారు. పలువురు ఎంపిటిసిలు, సర్పంచ్ లు, కార్య కర్తలు, అభిమానులు, మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండిఅధిక సంఖ్య లో మహిళలు పాల్గొన్నారు.మంత్రి అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో జిల్లా ఎంతో అభివృద్ధి చెందిందని, పేద





బడుగు వర్గాల ప్రజలు సమస్యలు పరిష్కరించేందుకు ఎల్ల వేలల అందుబాటులో ఉంటారని అన్నారు.అభివృద్ధి కి మారు పేరుగా కింజరాపు కుటుంబీకులు ఉంటారని అన్నారు.జిల్లాకు ఆయన అండగా ఉంటే మనం ఆయనకు అండగా ఉండాలని ఈ సందర్భంగా లోతుగెడ్డ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మాజీ సర్పంచ్ లోతుగెడ్డ తాతాబాబు, కర్లెమ్మ సర్పంచ్ యల్ భగవాన్ దాసు నాయుడు, కోయిలాపు సంజీవరావు, దారపు రామకృష్ణ,పడాల వెంకట కృష్ణ, బిల్లింగి సంజీవరావు,బోర శ్రీరాములు, సీపాన అశోక్, వడమ శ్రీనివాసరావు, లోతుగెడ్డ రాంబాబు,పిండి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకలు సాక్షిగా రెండుగా చీలిన దేశం

### మరోసారి బయటపడిన వర్గ విభేధాలు .. మండల పరిషత్ ను కైవసనికి ఇప్పటినుండే ప్రారంభమైన కసరత్తు
### చాప క్రింద నీరులా మాజీ ఎమ్మెల్యే కలమట గ్రూపు

**కొత్తూరు మార్చి 26(మేజర్ న్యూస్):**
కొత్తూరు మండలంలో అధికార తెలుగుదేశం దేశం పార్టీలో వర్గ విభేధాలు మరోసారి బయట పడ్డాయి. మండలం తెలుగుదేశం పార్టీ రెండు వర్గాలు గా చీలాగా , జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణ వర్గం కూడా చాపక్రింద నీరులా ఉండడం గమనార్హం. రాష్ట్ర వ్యవసాయ,  సహకార, మరియు మార్కెటింగ్ శాఖా మంత్రి అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు మండలంలో రెండు వర్గాల వారు వేర్వేరుగా నిర్వహించారు. ఒక వర్గానికి మండల పరిషత్ ఉపాధ్యక్షులు, దేశం నేత లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు నాయకత్వం లో ఆయన కార్యాలయం లో నిర్వహించగా మరో వర్గానికి దేశం నేత మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు ఆగతముడి బైరాగి నాయుడు నాయకత్వంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఐతే ఇటీవల దేశం పార్టీలో చేరిన గోగుల వరప్రసాద్, సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు అనుచరులు, బైరాగి నాయుడు వర్గీయలతో కలసి వేడుకలు నిర్వహించడం గమనార్హం. ఈ రెండు వర్గాలు కూడ కలిసే అవకాశం కనుచూపు మేరలో కన్పించిన దాఖలాలు లేవని పార్టీ వర్గీయల సమాచారం. మరో ఏడాది చివర్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు ఈ వర్గాలు రిహార్సల్





అన్న సమాచారం. ఈసారి జరగబోయే మండల పరిషత్ ఎన్నికల్లో తులసీ వర ప్రసాదరావు అధికారం దక్కకుండా ఉండేందుకు తెలుగుదేశం పార్టీ కూటమి లో గంప గుత్తగా మండలంలో నాయకులందరు ఒక్కటైనట్లు తెలిసింది.ఇది ఇలా ఉండగా గతం లో వైసీపీ పార్టీనుండి లోతుగెడ్డ తెలుగుదేశం చేరినప్పుడు ఆయన అనుచర సర్పంచ్ లు కొంత మంది  వైసీపీ లో ఉండిపోయారు. అయితే వారిని తెలుగుదేశం దేశం పార్టీలో చేర్పించడానికి లోతుగెడ్డ ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలిసింది. రెండు వర్గాలు పార్టీలో కత  ఒకరి పై ఒకరు విభేదాలు సృష్టించు కొంటున్న, రెండు వర్గాలను ఒక త్రాటిపై తీసుకొని రావడానికి ఎమ్మెల్యే ఎటువంటి చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు బాహటంగా విన్పిస్తున్నాయి. ఇరు వర్గాల వారు ఎవరు ఎత్తుగడల తో వ్యవహారిస్తున్నారు. చాపక్రింద నీరులా ఉన్న మాజీ ఎమ్మెల్యే కలమట వర్గం మాత్రం రెండు పిల్లులు కోతి కథ లా పొంచి చూస్తుందని పరిశీలకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా మంత్రి అచ్చేన్నాయుడు జన్మదిన వేడుకలు మండలంలో వేర్వేరుగా నిర్వహించడం పార్టీ భవిష్యత్తు ప్రస్నార్ధకంగా మారనుందా అని పార్టీ వర్గీయలు భావిస్తున్నారు.

# నీటి నిల్వ కోసం ఫారం ఫాండ్స్ ఏర్పాటు అవసరం

**- వంజంగి, తోటాడ గ్రామాల్లో పొలం పిలుస్తుంది**




ఆమదాలవలస రూరల్, మార్చి 26, మేజర్ న్యూస్

పంట పొలాల్లో నీటి నిల్వ కోసం రైతులు అవసరం మేరకు ఫారం ఫాండ్స్ ఏర్పాటు చేసుకోవాలని ఆమదాలవలస మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు తెలిపారు. ఆమదాలవలస మండలం వంజంగి, తోటాడ రైతు సేవా కేంద్రాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేరుశేనగ, నువ్వులు పంటలను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన గ్రామ సభలో మాట్లాడుతూ ఫారం ఫాండ్స్ ఏర్పాటు చేసుకుని రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. పీఏం కిసాన్ లబ్ధిదారులు ఏపీఎఫ్ఆర్ నమోదు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లోని రైతు సేవ కేంద్రాల్లో వీటి నమోదు జరుగుతుందని, రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ రమణమూర్తి, వి ఏ ఏ జీవన జ్యోతి, రేణుక, రైతులు పాల్గొన్నారు.

## న్యాయవాదులు విధులు బహిష్కరణ

ఆమదాలవలస, మార్చి 26, మేజర్ న్యూస్

రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాది ఇజ్రాయెల్ హత్యకు నిరసనగా ఆమదాలవలస కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కణితి విజయలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసన తెలియజేశారు. న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని



తీసుకురావాలని డిమాండ్ చేశారు. హత్య కేసులో నిందితులను చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## అచ్చం నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు

టెక్కలి, మార్చి 26, మేజర్ న్యూస్

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు కి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సంతబొమ్మాలి మండలం దండు గోపాలపురం గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్త లబ్బా శ్రీనివాస్ గౌడ్ మరియు ప్రగడ విశ్వేశ్వరరావు.



## అన్నా క్యాంటీన్ల సమయాలలో స్వల్ప మార్పులు

విజయనగరం కార్పొరేషన్, మార్చి 26, మేజర్ న్యూస్:

ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి నగరంలో ఉన్న అన్నా క్యాంటీన్ల నిర్వహణ సమయాలలో స్వల్ప మార్పులు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఓ ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం ఇప్పటి వరకు అన్నా క్యాంటీన్ల లో



అల్పాహారం ఉదయం 7:30 గంటల నుండి 9:00 గంటల వరకు ఉండేదని, తాజా ఉత్తర్వుల మేరకు ఇక నుండి ఉదయం 7:00 గంటల నుండి 8:30 గంటల వరకు ఉంటుందన్నారు. అలాగే భోజనం మధ్యాహ్నం 12:30 గంటల నుండి 3:00 గంటల వరకు ఉండేదని, ఇప్పుడు 12:00 గంటల నుండి 02:30 గంటల వరకు ఉంటుందని అన్నారు. రాత్రి అల్పాహారం 7:30 గంటల నుండి 9:00 గంటల వరకు ఉండేదని, ఇప్పుడు 7:00 గంటల నుండి 8:30 గంటల వరకు ఉంటుందని తెలిపారు. కావున అన్నా క్యాంటీన్లకు వచ్చే లబ్దిదారులు తాజాగా మార్పులు చేసిన సమయాలను గమనించ వలసినదిగా కోరారు.

# ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్

ఆమదాలవలస, మార్చి 26 మేజర్ న్యూస్

ఆమదాలవలస టిడిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆదేశాలు మేరకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు బుధవారం నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల నుంచి పలువురు ప్రజలు తమ వినతలను అందజేశారు. వ్యక్తిగత, ప్రజా సమస్యల కోసం పలువురు దరఖాస్తులు చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని టిడిపి నాయకులు తెలిపారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సుపరిపాలన అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పనిచేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని ఏ సమస్య ఉన్న ప్రజలు నేరుగా ఎమ్మెల్యే




కార్యాలయం దృష్టికి వినతుల ద్వారా తీసుకుని వస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టిడిపి జిల్లా కార్యదర్శి మొదలవలస రమేష్, నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు సంపదరావు మురళి, మండల అధ్యక్షులు నూక రాజు, టిడిపి జిల్లా అధ్యక్షులు నందివాడ గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తాం

## ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



పోలాకి, మార్చి 26, మేజర్ న్యూస్:

ఇల్లు లేని ప్రతి ఒక్కరికి పక్కా గృహం మంజూరు చేయాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు.పోలాకి మండలం లోని కత్తిరివానిపేట క్యాంపు కార్యాలయంలో గృహనిర్మాణ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే నియోజకవర్గంలో చేపడుతున్న గృహనిర్మాణ పనులపై ఆరాతీశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గృహ నిర్మాణ పనులు వేగవంతం కావాలని నిర్మాణ పనుల్లో ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేస్తే పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరు ఇల్లు కలిగి ఉండాలని, అదే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. పీఎంఏవై అర్బన్, పీఎంఏవై గ్రామీణ పథకాలకు చెందిన బిసి, ఎస్సి, ఎస్టి లబ్ధిదారులకు అదనపు సాయం కింద నిర్మాణంలో ఉన్న గృహాలకు 50000, 75000 మరియు లక్ష రూపాయలు అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. డిమాండ్ సర్వే ఎంట్రీ ఈ నెల ఆఖరుతో ముగుస్తున్నందున అర్హులైన లబ్ధిదారులందరూ ఆన్లైన్లో నమోదు చేయుటకు సర్వే వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ డీఈ, నాలుగు మండలాలు ఏఈలు ,వర్క్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అచ్చెం నాయుడు గారి జన్మదిన వేడుకలు



నందిగామ, మార్చి 26, మేజర్ న్యూస్

విజయవాడలో గల వ్యవసాయ శాఖ మంత్రి. కింజరాపు అచ్చం నాయుడు గారి జన్మదిన వేడుకలు నందిగామ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పోలాకి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. టెక్కలి నియోజకవర్గానికి సంబంధించి ప్రగడ విశ్వేశ్వరరావు ,కోళ్ల లవకుమార్ , లబబ.శ్రీనివాస్ గౌడ్, డొంకన మోహన్ రావు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఇకపై వాణిజ్య సంస్థలు,మాల్స్, మల్టిప్లెక్స్‌లలో పార్కింగ్ ఉచితం

## కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ వికాస్ పాండే




విశాఖపట్నం, మార్చి 26, మేజర్ న్యూస్:

వాణిజ్యసంస్థలు,మాల్స్,మల్టిప్లెక్స్‌లలో పార్కింగ్ రుసుమును యాజమాన్యాలు, బయటి వ్యక్తులు వసూలు చేయడం, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పార్కింగ్ దుర్వినియోగం కాకుండా నిరోధించడంపై ఏపీ రాష్ట్ర మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ఖచ్చితమైన ఉత్తర్వులు జారీ చేసిందని ఇది అన్ని జిల్లాల్లో మున్సిపల్ అధికారులు కచ్చితంగా అమలు చేయవలసి ఉందనికన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ వికాస్ పాండే తెలిపారు.బుధవారం డాబా గార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ జీవో ఎంఎస్ నెంబర్.44 ప్రకారం ఈ ఏడాది మార్చి 24న జారీ చేసిన జీవోలో, గతంలో జారీ చేసిన 2017 మార్చి 28న జీవో ఎంఎస్ నెంబర్.119 ను అమలు చేయాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ అధికారులను కోరుతూ వినతిపత్రం సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర మున్సిపల్ శాఖ అధికారులు జీవో అమలుకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ మోడల్ బిల్డింగ్ బై-లాస్-2016 ఆధారంగా రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్యకలాపాలకు వర్తించే ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ రూల్స్- 2017ను ప్రభుత్వం జారీ చేసిందన్నారు. అందులో పేర్కొన్న విధంగా భవనాలలో తప్పనిసరిగా పార్కింగ్ స్థలాన్ని అందించడానికి నిబంధనలు ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మాల్స్, మల్టీప్లెక్స్‌లు మొదలైన వాటి నుండి పార్కింగ్ రుసుము వసూలుకు వ్యతిరేకంగా ఫిర్యాదులు ప్రభుత్వానికి అందాయన్నారు. పార్కింగ్ స్థలాన్ని ఉచితంగా అందించాలని అభ్యర్థించడం జరిగిందన్నారు.వాణిజ్య సంస్థలు,మాల్స్,మల్టిప్లెక్స్‌లలో వసూలు చేస్తున్న పార్కింగ్ రుసుమును హేతుబద్ధీకరించడానికి, నియంత్రించడానికి, యాజమాన్యాలు, బయటి వ్యక్తులు ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పార్కింగ్ దుర్వినియోగాన్ని నిరోధించడానికి కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మార్గదర్శకాలను ప్రతిపాదించారని వికాస్ పాండే తెలిపారు. తాము సమర్పించిన వినతిపత్రంలో అంశాలు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, డైరెక్టర్ ప్రతిపాదన హేతుబద్ధమైనది సమర్థనీయమైనదని టౌన్, కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్ కు సమర్పించారని, దీన్ని పరిగణించవచ్చునని కూడా తెలిపారు. ప్రభుత్వం ఈ విషయాన్ని నిశితంగా పరిశీలించిన తర్వాత వాణిజ్య సంస్థలు,మాల్స్, మల్టీప్లెక్స్‌లలో వసూలు చేస్తున్న పార్కింగ్ రుసుమును హేతుబద్ధీకరించడానికి, నియంత్రించడానికి ,బయటి వ్యక్తులచే పార్కింగ్ దుర్వినియోగాన్ని నిరోధించడానికి ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, ఈ క్రింది మార్గదర్శకాలను జారీ చేస్తుందన్నారు.వాహనాల పార్కింగ్ వ్యవధిమొదటి 30 నిమిషాల వరకుఉచితం అంటే, ఏ వ్యక్తి నుండి పార్కింగ్ ఫీజు రుసుము వసూలు చేయబడదని అన్నారు.30 నిమిషాల పైన తర్వాత ఒక గంట వరకు వాహనం పార్క్ చేసిన వ్యక్తికి ఎంత మొత్తానికి అయినా బిల్లు ఇస్తే అది కూడా ఉచితంగానే పేర్కొన్నారు.ఒక గంట పైన సంబంధిత మాల్ మల్టీప్లెక్స్‌లో షాపింగ్ చేసినట్లు రుజువు చూపించకపోతే ఇతర వ్యక్తుల విషయంలో పేర్కొన్న వ్యవధికి సూచించిన పార్కింగ్ రుసుము వసూలు చేయవచ్చన్నారు.వాహనాన్ని పార్క్ చేసిన వ్యక్తి పేర్కొన్న వ్యవధిలో చెల్లించాల్సిన పార్కింగ్ రుసుము సంబంధిత మాల్,మల్టిప్లెక్స్‌లో షాపింగ్ చేసినట్లు రుజువుగా బిల్లు, సినిమా టికెట్ చూపిస్తే ఉచిత పార్కింగ్ సదుపాయం కల్పించాలన్నారు. ఇతర వ్యక్తుల విషయంలో పేర్కొన్న వ్యవధికి సూచించిన పార్కింగ్ రుసుము వసూలు చేయవచ్చునని తెలిపారు.ఈ ఆదేశాలు ఈ ఏడాది ఏప్రిల్ 1 నుండి అమల్లోకి వస్తాయన్నారు. వాణిజ్య సంస్థలు,మాల్స్,మల్టిప్లెక్స్‌లలో పార్కింగ్ ప్రాంతాలను నిర్వహిస్తున్న సంబంధిత వ్యక్తులు,ఏజెన్సీలందరూ వీటిని నిశితంగా ఈ ఆదేశాలు పాటించాలన్నారు. ఆదేశాల దిక్కరిస్తే ఏపీ కమీషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తదనుగుణంగా ఈ విషయంలో తదుపరి అవసరమైన చర్య తీసుకుంటారని ప్రభుత్వ ఉత్తర్వులలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ పేర్కొన్నట్లు వికాస్ పాండే తెలిపారు.కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ స్టేట్ ప్రెసిడెంట్ వి.విక్రమ్ రాజు మాట్లాడుతూ తమ సంస్థ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ వికాస పాండే గత ఆరు సంవత్సరాలుగా దీనిపై పోరాటం చేస్తున్నారని చెప్పారు.ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించి దీనిపై ఒక నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు.మాల్స్, వాణిజ్య సంస్థలు ,మల్టీప్లెక్స్ అధినేతలు హైకోర్టుకెళ్లి దీనిపై స్టే తెచ్చుకునే అవకాశం ఉందని అన్నారు.హైకోర్టు చీఫ్ జస్టిస్ ఈ అంశాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించి స్టే కోసం ఎటువంటి ఆదేశాలు జారీ చేయకూడదని కోరారు.ఈ సమాజంలో కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ సెక్రటరీ దొడ్డి చంద్రశేఖర్, విశాఖ జిల్లా ఇన్చార్జ్ ఇక్బాల్ జాఫర్, Adv. Sukanya Priya, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ చంద్రమౌళి, విద్యాసాగర్,ఏ. శ్రీధర్, శ్రీనివాస్, జుగల్, జీవన్, Shri Pavan Agrawal, Satish Babu, Srinivas Garu తదితరులు పాల్గొన్నారు.

## కష్టించి పనిచేసిన ప్రతి కార్యకర్తని పార్టీ గుర్తిస్తుంది

### ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు

నెల్లిమర్ల, మార్చి 26, మేజర్ న్యూస్:

కష్టించి పనిచేసిన ప్రతి కార్యకర్తని పార్టీ గుర్తిస్తుందని టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మెన్ కర్రోతు బంగార్రాజు తెలిపారు. నెల్లిమర్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నగర పంచాయతీ, మండల బూత్ యూనిట్, క్లస్టర్ ఇన్చార్జిలు, నాయకులు, కార్యకర్తలకు బుధవారం సమావేశం నిర్వహించారు. సమావేశానికి టిడిపి మండల అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్, విశాఖ నార్త్ నియోజకవర్గ టిడిపి పరిశీలకులు సువ్వాడ రవి శేఖర్, మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్



హాజరయ్యారు. సమావేశంలో బంగార్రాజు మాట్లాడుతూ త్వరితగతిన కుటుంబ సాధికార సారధులు, అనుబంధ కమిటీలను నియమించాలని సూచించారు. 2024 ఎన్నికల స్ఫూర్తితో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించే లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. నియోజకవర్గంలో కార్యకర్తలు నిరాశ చెందొద్దని ఓపిగా ఉండాలని రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరినీ గుర్తిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ కార్డులు, ఓటరు లిస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నాయకులు పతివాడ అప్పలనారాయణ, కర్రోతు సత్యనారాయణ, మహంతి శంకరరరావు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### - భారీగా జరిమానాలు


రామభద్రపురం, మార్చి 24 (మేజర్ న్యూస్):

మద్యంతాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వెలమల ప్రసాదరావు హెచ్చరించారు. సంకల్పం కార్యక్రమం కింద జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు స్థానిక పోలీసు స్టేషన్లో సోమవారం సాయంత్రం ఆటో డ్రైవర్లకు మత్తు



పదార్థాల వినియోగం, స్పీడ్గా వాహనాలు నడపడం, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహనా సదస్సు నిర్వహించారు. గంజాయి, మద్యం, ఇతర మత్తు పదార్థాల వాడకం వలన కుటుంబాలు ఆర్థికంగా నాశనం కావడమే కాకుండా ఆరోగ్యం కూడా దెబ్బతిం టుందని తెలిపారు. ఇటీవల కాలంలో గంజాయి వాడకం, క్రికెట్ బెట్టింగులకు పలువురు బానిసలవుతున్నారని వాటికి ప్రతీ ఒక్కరూ దూరంగా ఉండాలని తెలిపారు. అలాగే ఆటోలు నడిపినప్పుడు డ్రైవర్ పక్కనప్రయాణీకుడిని కూర్చోబెట్టరాదని, స్పీడ్గా వాహనాలు నడపకుండా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. అలాగే గృహహింస, మహిళలపై దాడులు చేయరాదన్నారు. ప్రతీ ఒక్కరూ చట్టానికి లోబడి ఉండాలని, గతంలో కాకుండా ప్రస్తుతం ఫోక్సో వంటి కఠినమైన చట్టాలు వచ్చాయని తెలిపారు. ఇటీవల కాలంలో ఆన్లైన్మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీలు, ఇతర వివరాలు కావాలని అడిగితే పోలీస లకు సమాచారం అందించాలని తెలిపారు. ఏటీఎం వద్ద కూడా ఎక్కువగా మోసాలు జరుగుతున్నాయని, వీటిపై ప్రతీ ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు కూడా పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి కొండపల్లి ఎమ్మెల్యే బేబీ నాయనకు కృతజ్ఞతలు తెలిపిన పాలవలస గౌరు



బాడంగి, మార్చి 26, మేజర్ న్యూస్:

మండలంలోని ఎరుకల పాకలు గ్రామానికి చెందిన దాసరి యమునా నూతనంగా నిర్మిస్తున్న కామన్న వలస రెవెన్యూ పరిధిలో ఉన్నటువంటి ఐ.ఓ.సి.ఎల్ పెట్రోల్ బంకు నిర్మాణ ప్రక్రియ రీ సర్వే లోపం కారణంగా సుమారుగా సంవత్సరం కాలం పాటు బంకు నిర్మాణ పనుల ఆగిపోయాయి అని దీనివలన యమునా కుటుంబం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంలో బొబ్బిలి నియోజకవర్గం ఎమ్మెల్యే బేబీ నాయనా చొరవతో రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాసరావు ఆశీస్సులతో రీ సర్వే భూ సమస్య పరిష్కారం జరిగింది అని మరలా పెట్రోల్ బంక్ పునర్నిర్మాణం పనులు జరుగుతున్నందున యమునా మామగారైన టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు మరియు వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బేబీ నాయన ను మర్యాదపూర్వకంగా బుధవారం కలిసి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు గతంలోనే రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యార్థినుల ఆత్మ రక్షణకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్న 'శక్తి టీమ్స్'

## - విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్




విజయనగరం క్రైమ్, మార్చి 26, మేజర్ న్యూస్:

జిల్లాలో వివిధ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థినుల ఆత్మ రక్షణకు అవసరమైన మెళుకువలనువిద్యార్థులకు శక్తి టీమ్స్ నేర్పుతూ, వారిలో చైతన్యం నింపుతూ, ఆపద సమయాల్లో ఎటువంటి ఆందోళన చెందకుండాస్పందించేందుకు అవసరమైన మానసిక పరిపక్వత విద్యార్థులు పొందేందుకు 'శక్తి టీమ్స్' చర్యలు చేపడుతున్నట్లుగాజిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మార్చి 26న తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - మహిళలు, విద్యార్థినులు తమ రక్షణకు స్వయంగావారే స్పందించే విధంగా అవసరమైన సెల్ఫ్ టెక్నిక్స్ ను 'శక్తి టీమ్స్' నేర్పుతున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. శక్తి యాప్ పట్ల విద్యార్థినులు, మహిళలకు అవగాహన కల్పించుటలో భాగంగా శక్తి టీమ్స్ కళాశాలలు, పాఠశాలలను సందర్శించేసమయంలో విద్యార్థినులతో శక్తి టీమ్స్ మమేకమై, కొన్ని సెల్ఫ్ టెక్నిక్స్ ను వారికి నేర్పుతూ, శిక్షణ ఇస్తున్నారన్నారు. ఏదైనా ఆపద సమయం ఏర్పడినపుడు, మహిళల రక్షణకు విఘాతం కలిగే సంఘటన చోటు చేసుకున్నపుడు మహిళలు, విద్యార్థినులు భయపడకుండా, పరిస్థితిని అర్థం చేసుకొని, వాటిని ఎదుర్కొనేందుకు మానసికంగా సిద్ధమయ్యే విధంగావిద్యార్థినులు అప్రమత్తం కావాలన్నారు. సమస్య నుండి బయట పడేందుకు ఆత్మవిశ్వాసం, ధైర్యంతో ముందడుగువేయాలని, ఎవరైనా అనుమానస్పదంగా అనుసరిస్తున్నారని భావిస్తే, జనం ఉన్న ప్రదేశాల్లోకి వెంటనే వెళ్ళేందుకుప్రయత్నించడం, ఇతరుల సహాయం పొందే విధంగా బిగ్గరగా అరవడం చేయాలన్నారు. అగంతకులు దాడికి పాల్పడే సమయాల్లో ఆత్మ రక్షణ కొరకు ఎదురు దాడికి దిగి, దాడికి పాల్పడిన వ్యక్తుల సున్నితమైన భాగాలను లక్ష్యంగాచేసుకోవాలని, కళ్ళలో కొట్టడం, ముక్కుపైన గుద్దడం, కాళ్ళ మధ్య భాగంలో తన్నడం చేయాలన్నారు. ఆత్మ రక్షణకు కొన్ని సెల్ఫ్ టెక్నిక్స్ ను విద్యార్థినులు, మహిళలు తప్పనిసరిగా తెలుసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సూచించారు. ప్రతీ మహిళ తమ మొబైల్ ఫోనులో తప్పనిసరిగా శక్తి యాప్ ను డౌన్లోడు చేసుకోవాలని, అత్యవసరపరిస్థితుల్లో డయల్ 112/100, శక్తి యాప్ లోని ఎస్.ఓ.ఎస్. బటన్ ను ప్రెస్ చేయాలన్నారు. మొబైల్ ఫోన్లులో శక్తి యాప్ నిక్షిప్తమై ఉంటే మీకు రక్షణగా ఒక కుటుంబ సభ్యుడు మీతో ఉన్నట్లేనన్నారు. ఆపద సమయంలో శక్తి యాప్ లోని ఎస్.ఓ.ఎస్. బటన్ ను ప్రెస్ చేస్తే, వారున్న ప్రాంతం వివరాలను, 10 సెకన్ల ఆడియో, వీడియోలను దగ్గరలో ఉన్న పోలీసు స్టేషనుకు చేరుతుందని, తద్వారా పోలీసులు అప్రమత్తమై, వారున్న ప్రాంతానికి క్షణాల్లో చేరుకొని, మహిళలకు రక్షణగా నిలుస్తారన్నారు. కావున, ప్రతీ ఒక్కరూ తమ మొబైల్ ఫోన్లులో శక్తి యాప్ ను డౌన్లోడు, రిజిస్ట్రేషను చేసు కోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ విద్యార్థినులు, మహిళలకు విజ్ఞప్తి చేసారు.

# తంగుడుబిల్లి తోటల్లో అగ్నిప్రమాదం

నెల్లిమర్ల, మార్చి 26, మేజర్ న్యూస్:

మండలంలోని తంగుడుబిల్లి గ్రామ పరిధిలోని తోటల్లో బుధవారం అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో మామిడి, జీడి, టేకు



తోటలకు కొంతమేర నష్టం వాటిల్లింది. సకాలంలో స్పందించిన గ్రామస్తులు ప్రమాదాన్ని నివారించగలిగారు. ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో అగ్నిప్రమాదం సంభవించి ఉండవచ్చునని రైతులు భావిస్తున్నారు. ఎంపీటీసీ సభ్యుడు చందక చిన్నం నాయుడు, గ్రామపెద్దలు ప్రమాదం జరిగిన తోటలను పరిశీలించారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# ఈ నెల 29 నా మెగా జాబ్ మేళా

## యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే బేబినాయన



బొబ్బిలి, మార్చి 26: మేజర్ న్యూస్:

ఈ నెల 29 న మెగా జాబ్ మేళా జరుగుతుందని, ఈ కార్యక్రమంలో యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు. ఈ సందర్భంగా బేబీనాయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు రాజా ఆర్.ఎస్.ఆర్.కె. రాంగారావు కళాశాల బొబ్బిలి వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉపాధికల్పనలో భాగంగా పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐ.టి.ఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్, పీ.జీ లలో ఉత్తీర్ణత సాధించి, వయస్సు 18 నుండి 35 సంవత్సరములు మధ్య ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులకు ఈ నెల అనగా శనివారం ఉదయం 9 గం. నుంచి రాజా ఆర్.ఎస్.ఆర్.కె. రంగారావు కళాశాల, బొబ్బిలి నందు "సంకల్ప మెగా జాబ్ మేళా" నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ జాబ్ మేళా కు 18 నుండి 20 బహుళ జాతి కంపెనీలు హాజరై, అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీలలో ఎంపిక చేసుకోవటం జరుగుతుంది. కావున, ఆసక్తి కలిగిని నిరుద్యోగ యువతీ, యువకులు తమ వివరములను https://naipunyam.ap.gov.in వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, అడ్మిట్ కార్డు తో పాటుగా రెస్యూమ్, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్, ఒక జత జెరాక్స్ మరియు ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9 గంటలకు జాబ్ మేళా జరుగు ప్రదేశం అయినటువంటి రాజా ఆర్.ఎస్.ఆర్.కె.రంగారావు కళాశాల, బొబ్బిలిలో హాజరు అవ్వవలిసిందిగా లిగౌరవ శాసన సభ్యులు శ్రీ.ఆర్.వి.ఎస్.కె.కె. రంగారావు(బేబీనాయన) కోరడమైనది. మరిన్ని వివరములకు ఈ ఫోన్ నెంబర్ 7286042743 లేదా టోల్ ఫ్రీ 9988853335 నందు సంప్రదించాలని సూచించారు.

# ఖేలో ఇండియా గోల్డ్ మెడలిస్ట్ లలితను అభినందించిన శాప్ చైర్మన్ రవినాయుడు



విజయనగరం టౌన్ , మార్చి26 , మేజర్ న్యూస్ :

భారత ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 2వ ఖేలో ఇండియా పారా గేమ్స్ లోనూ, వరల్డ్ గ్రాండ్ ప్రిక్స్ పోటీలలోనూ మెడల్స్ సాధించిన ఉమ్మడి విజయనగరం జిల్లాకు చెందిన కిల్లక లలితను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్ ) చైర్మన్ అనిమిని రవినాయుడు బుధవారం శాప్ రాష్ట్ర కార్యాలయంలో అభినందనలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారా క్రీడలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగానే 1.25 కోట్ల రూపాయిలు ప్రోత్సాహన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల విడుదల చేసారని అన్నారు. అలాగే విశాఖపట్నం లో క్రీడా ప్రాంగణం కోసం 25 ఎకరాలు కేటాయించినట్లు తెలిపారు. భవిష్యత్ లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింతగా రాణించి రాష్ట్ర కీర్తి ప్రతిష్టలు మరింతగా పెంచాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వి. రామస్వామి, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె.దయానంద్, పారా జిల్లా మేనేజర్ పాకలపాటి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# మనబడి మనతోట కార్యక్రమంలో కూరగాయలు సాగు

### దళాయివలస పాఠశాలలో కూర గాయలు,అరటి పండించిన విద్యార్థులు

### పాఠశాల ప్రధానోపాధ్యాయులు యేగేటి శంకర్రావు

### విద్యార్థి దశలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

### ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో కాయగూరల పంటలు సాగు

గరుగుబిల్లి,మార్చి 26,మేజర్ న్యూస్:

చదువుతోపాటు ఆరోగ్య కరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేయడం ప్రస్తుత తరుణంలో చాలా అవసరమని గుర్తించిన పాఠశాల విద్యాశాఖ పాఠశాలల్లోని ఖాళీ ప్రదేశంలో కాయగూరలు ఆకు కూరలు పంటలు పండించేలా చర్యలు చేపట్టింది. ఈనేపథ్యంలో మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలు మరియు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మనబడి మన తోట కార్యక్రమంను అమలు చేసేం దుకు విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా మండల పరిధిలోని దళాయివలస గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథ మిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యా యుల సూచనలు సలహాలతో విద్యా ర్థులు కార్యక్రమమును చక్కగా అమ లు చేస్తున్నారు. పాఠశాల ఆవరణ లోని ఖాళీ ప్రదేశంలో ప్రధానోపాధ్యా యులు ఏగేటి శంకర్రావు మరియు, ఉపాధ్యాయుల సూచనలు సల హాలు మేరకు విద్యార్థులు కాయ గూరల పంటలతో పాటు, అరటి మొక్కలను వేశారు. మనబడి మన తోట కార్యక్రమం భాగంగా ప్రస్తుతం పాఠశాల ఆవరణలోని ఖాళీ ప్రదేశం లో వంకాయలు, టమోటా ,అరటి పంటలను పండించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో కాయగూర ల పంటలను పండించడం జరిగింద ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యేగేటి శంకర్రావు తెలిపారు. పర్యా వరణ పరిరక్షణ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగు తుందని పేర్కొన్నారు.

# నెలాఖరిలోగా చెల్లిస్తే 50 శాతం పన్ను రాయితీ



**నెల్లిమర్ల, మార్చి 26, మేజర్ న్యూస్:**

నెల్లిమర్ల నగరపంచాయతీ వాసులు ఇంటిపన్ను, ఖాళీ స్థలాలపై పన్నులు నెలాఖరిలోగా చెల్లిస్తే 50 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు కమిషనర్ కె అప్పలరాజు తెలిపారు. నగరపంచాయతీలో బుధవారం పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. రాయితీని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పన్నులు సకాలంలో చెల్లించి నగరపంచాయతీ అభివృద్ధికి తోడ్పాలని కోరారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమా భాస్కర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణ తెలుగు రాష్ట్రాలకే

# పరిమితమా..

## దేశం మొత్తంలో ఎందుకు లేదు అని కేంద్రాన్ని ప్రశ్నిస్తున్న దళిత నాయకులు

**లక్కవరపుకోట, మార్చి 26, మేజర్ న్యూస్:**

సుప్రీమ్ కోర్టు తీర్పుప్రకారం తెలంగాణాలో ఎస్ సి వర్గీకరణ బిల్లును ఆమోదించడం కుదరదని అది జరగాలి అంటే ఆర్టికల్ 341 సవరణ పార్లమెంటులో జరగాలి అని ఒక్క తెలుగు రాస్త్రాల్లోనే వర్గీకరణ పై ఇంత శ్రద్ధ ఎందుకు చుపిస్తున్నారో ఉత్తరాది రాష్ట్రాల్లో ఈ వర్గీకరణ ఎందుకు చేయడం లేదో పార్లమెంటు అలాగే సుప్రిమ్ కోర్ట్ సమాధానం చెప్పాలని దళిత నాయకులూ ప్రశ్నిస్తున్నారు బుధవారం ఎల్ కోట హాస్టల్ జంక్షన్ వద్ద ఉత్తరాంద్ర మాల మహానాడు నాయకులూ సమావేశం అయ్యారు ఈ



సందర్భంగా డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ కి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులాల వారీ జనగణన బట్టి అధిక ఓటర్లను దృష్టిలో పెట్టుకుని ఒకప్పుడు రిజర్వేషన్స్ కేటాయించారని ఇప్పటికి ఓటర్ల సంఖ్య ఏపీ తెలంగాణ లో ఎస్ సి మాలలదే అధికం అని అయినా 2011 లెక్కల ప్రకారం విభజన చేయడం సరికాదని రంజిత్ మిశ్రా కమిటీ ఏకపక్షంగా మాదిగల ప్రక్కన నిలబడి మాలలను సంప్రదించకుండా పక్షపాత ధోరణితి వర్గీకరణను ప్రతిపాదించిందని జనాభా అధికంగా వున్నా మాలల రిజర్వేసన్ శాతాన్ని తగ్గించమని సుప్రిమ్ కోర్ట్ చెప్పలేదని చట్ట విరుద్దంగా విభజన చేయడం సరికాదని మాలల రిజర్వేశన్ శాతాన్ని పెంచాలని వారు డిమాండ్ చేసారు ఈ కార్యక్రమం లో మాళమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పతివాడ నాగ భూషణం ఉపాధ్యక్షులు బొత్స దేముడు ఉత్తరాంద్ర యళ్ల రాంబాబు మొయ్యి పెంటయ్యి ఉత్తరాంద్ర ఆద్యక్షులు గొల్ల ఈస్వరరావు తదితరులు పాల్గొన్నారు

# నెలాఖరు లోగా బకాయి పన్నులు చెల్లించండి

**పాలకొండ, మార్చి 26, మేజర్ న్యూస్:**

వడ్డీలో 50% రాయితీ పొందండని కమీషనర్ తుమ్మి జయరాం ప్రజలను ఉద్దేశించి అన్నారు. నిన్నను ఆంద్రప్రదేశ్ ప్రభుత్వం పన్ను బకాయిదారులకు ఇచ్చిన అపురూప అవకాశం 2024-25 ఆర్ధిక సంవత్సరం వరకు చెల్లించాల్సిన ఆస్తి పన్ను (ఇంటి పన్ను, ఖాళీస్థలం పన్ను) బకాయిలను ఏకమొత్తంగా ఒకేసారి చెల్లించినట్లయితే చెల్లించాల్సిన వడ్డీలో 50% రాయితీని పొందవచ్చన్నారు. ఈ నెలాఖరు లోగా భాకీగా ఉన్న ఇంటి పన్నులను, కుళాయి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు చెల్లించని పక్షములో ఆన్లైన్ లో ఏప్రెల్ 1 వ తేదీ నుండి చేర్చబడిన అదనపు వడ్డీతో సహా చెల్లించవలసి వస్తుందని కనుక ప్రజలు వెంటనే కుళాయి పన్నులు,



నీటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు మొదలగునవి ఈ నెలాఖరు లోగా మీ వద్దకు వచ్చే సచివాలయ సిబ్బందికి గానీ లేదా నగర పంచాయితీలో ఉన్న కలెక్షన్ కౌంటర్ లో గానీ చెల్లించి తగు రశీదు పొందవలసినదిగాను తద్వారా పాలకొండ నగర పంచాయితీ అభివృద్దిలో భాగస్వాములు కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఉగాదికి కొత్త నాగళ్ళు సిద్ధం

**పలు గ్రామాల్లో నాగళ్ళు సిద్ధం చేస్తున్న వడ్రంగులు**

**కొత్త అమావాస్య రోజున నాగళ్ళకు ప్రత్యేక పూజలు**



**గరుగుబిల్లి ,మార్చి 26 ,మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉగాది సందర్భంగా కొత్త నాగళ్ళను సిద్దం చేస్తున్నారు. ఈమేరకు ప్రతి సంవత్సరం ఉగాది రోజు కొత్త సంవత్సరం సందర్భంగా ఉదయం రైతులు కొత్త నాగళ్ళతో పొలములో దుక్కులు చేపడతారు. గరుగుబిల్లి, పెద్దూరు, బురదవెంక టాపురం, పెదగుడబ, చినగుడబ, రావుపల్లి, చినగుడబ ,తదితర గ్రామాల్లో కొత్త నాగళ్ళు సిద్ధం చేస్తున్నారు. కొత్త అమావాస్య రోజున సాయంకాలం వీటిని తయారు చేసిన సరాబులు ఇంటివద్ద పూజలు నిర్వహించిన అనంతరం రైతులు నాగళ్ళను ఇంటికి తీసుకువెళతారు.ఉగాది రోజు ఉదయం రుత్వికులు నిర్ణ యించిన ముహూర్తం మేరకు పొల ముకు వెళ్లి దుక్కులు చేపట్టనున్నా రు.

## మొబైల్ యాప్ పై శిక్షణ: వెలుగు పిడి

**పార్వతీపురం రూరల్ మార్చి 26 (మేజర్ న్యూస్):**

మహిళా సంఘ సభ్యులు అందరూ మొబైల్ యాప్ పై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని స్థానిక వెలుగు పీడీ ఎం సుధారాణి అన్నారు. బుధవారం మండలంలోని నర్సిపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ ఏడాది ఆర్థిక సంవత్సరానికి వార్షిక ప్రణాళిక, జీవన ప్రణాళికలు తదితర అంశంపై సబ్ ప్లాన్ మండలాల ఏపిఎమ్ లకు సీసీలకు, స్త్రీ నిధి మేనేజర్లకు శిక్షణ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ సంఘ బలోపేతానికి కృషి చేయాలని అప్పుడే ప్రభుత్వం నుంచి అన్ని సదుపాయాలు పొందవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో ఏపిడి సత్యం నాయుడుతో పాటు డిపిఎం ఫైనాన్స్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



# తోటపల్లిలో ఉగాది వేడుకలకు ఏర్పాట్లు

**ఈవో వి వి సూర్యనారాయణ వెల్లడి**

**ఉగాది రోజున సుధాకుమార్ శర్మచే పంచాంగ శ్రవణం కార్యక్రమం**

**ఉగాది రోజున ప్రత్యేక పూజలు...ఈవో సూర్యనారాయణ**

**గరుగుబిల్లి, మార్చి 26, మేజర్ న్యూస్:**

ఉత్తరాంధ్రలో చిన తిరుపతి గా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంక టేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 30వతేదీన ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని దేవస్థానం కార్యని ర్వాహన అధికారి వి వి సూర్యనారాయణ వెల్లడించారు. ఈ మేరకు బుధవారం తోటపల్లిలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆదివారం ఉగాది పర్వదినము సందర్భముగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్యాత్మిక ఉపన్యాస కులు, మరియు ప్రధమశ్రేణి తెలుగు పండితులు పొందూరు సుధాకుమార్ శర్మచే పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆలయ ప్రాంగణంలో ఉదయం 9 గంటలకు పంచాంగ శ్రవణం కార్య క్రమం ప్రారంభమవుతుందని ఈవో సూర్యనారాయణ పేర్కొన్నారు. ఈమేరకు శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉగాది వేడుకలు సందర్భంగా నిర్వహిస్తున్న పంచాంగ శ్రవణం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉగాది పచ్చడిని స్వీకరించాలని కోరారు.



# తొమ్మిది వ వారం ఆదాయం 2.36 లక్షలు

**గత ఏడాది కంటే 21 వేల రూపాయలు పెరిగిన ఆదాయం**

**మక్కువ, మార్చి 26, మేజర్ న్యూస్ :-**

శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరలో భాగంగా తొమ్మిదో వారం ఆదాయం రెండు లక్షల 36 వేల 700 రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ కార్య నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ వెల్లడించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది తొమ్మిదో వారం ఆదాయం21 వేల 865 రూపాయలు ఆదాయం వచ్చిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఆదాయ వివరాల్లోకి వెళితే.. శీఘ్ర దర్శనం వంద రూపాయలు టికెట్ అమ్మకాల ద్వారా గత ఏడాది ఏడు వేల 400 రూపాయలు ఆదాయం రాగా , ఈ ఏడాది రెండు వేల 250 రూపాయలు ఆదాయం వచ్చింది. ప్రత్యేక దర్శనం 20 రూపాయలు టిక్కెట్ అమ్మకాల ద్వారా గత ఏడాది 57 వేల 600 రూపాయలు ఆదాయం రాగా , ఈ ఏడాది 64 వేల 760 రూపాయలు ఆదాయం వచ్చింది. కేశఖండన 45 రూపాయల టికెట్లు అమ్మడం ద్వారా గత ఏడాది 880 రూపాయలు ఆదాయం రాగా , ఈ ఏడాది రెండు వేల రూపాయల ఆదాయం వచ్చింది. మహా అన్నదాన కార్యక్రమానికి విరాళాల



రూపేన గత ఏడాది 93 వేల 270 రూపాయలు ఆదాయం రాగ , ఈ ఏడాది 81 వేల 335 రూపాయల ఆదాయం వచ్చింది.లడ్డు ప్రసాదం 15 రూపాయలు అమ్మకాల ద్వారా గత ఏడాది 33 వేల 915 రూపాయలు ఆదాయం రాగా , ఈ ఏడాది 40 వేల 395 రూపాయలు ఆదాయం వచ్చింది. పులిహోర ప్రసాదాలు రూపాయలు అమ్మకాలు ద్వారా గత ఏడాది 21వేల 770 రూపాయలు ఆదాయం రాగ , ఈ ఏడాది 25 వేల 710 రూపాయలు ఆదాయం వచ్చింది. వేరసి ఈ ఏడాది తొమ్మిదో మంగళవారం రెండు లక్షల , 36,వేల 700 రూపాయలు ఆదాయం వచ్చింది.

## పాలకొండలో ఘనంగా మంత్రి అచ్చెన్న జన్మదిన వేడుకలు

పాలకొండ, మేజర్ న్యూస్

పాలకొండ టీడీపీ ఇంచార్జ్ పడాల భూదేవి పిలుపు మేరకు పాలకొండ నియోజకవర్గం టీడీపీ కుటుంభ సభ్యులు పాలకొండ టీడీపీ



నియోజకవర్గ కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, శాఖ మంత్రివర్యులు కింజరాపు. అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా అభిమానులు, కార్యకర్తలు మధ్య కేక్ కట్ చేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేవాలయం లో పూజలు నిర్వహించారు. టీడీపీ నియోజకవర్గ సీనియర్ రాష్ట్ర టీడీపీ రైతు విభాగం ఉపాధ్యక్షులు ఖండాపు వెంకటరమణ, మాజీ జడ్పీటీసీ, ఏపీఎండీసీ డైరెక్టర్ సామంతుల దామోదరరావు, మాజీ టీడీపీ టౌన్ అధ్యక్షులు గుమ్మడి సింహాద్రి, చైర్మన్ అభ్యర్థి ఆకుల. మల్లీశ్వరి, ఆకుల కుమార్,మాజీ శ్రీ కోట దుర్గ అమ్మవారి చైర్మన్ శాసపు శర్వారావు,మాజీ నీటి సంఘం అధ్యక్షులు మజ్జి జయశంకర్,ఎన్ని బాబ్జి నాయుడు, నగరి శ్రీరాములు, గుమ్మడి ఉమా మహేశ్వరరావు, వెంకటేశ్వర రావు,నీలం భాస్కరరావు పిన్నింటి వెంకటరమణ, మాజీ %జుఘఎం% అధ్యక్షులు అంగురూ దశరద నాయుడు,మాజీ ఎంపీటీసీ వై. శ్రీనివాసరావు కర్నెన గణేష్,గర్భనా శ్రీనివాసరావు, మొఖలింగం బుగత.పైడి రాజు పాల్గొన్నారు.

## తిరుమల సాయి హై స్కూల్ విద్యార్థులను అభినందించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

### విద్యార్థులు ఇంకా అభివృద్ధిలోకి వెళ్లేలా కృషి చేయాలి



గుమ్మలక్ష్మీపురం, మార్చి 26 (మేజర్ న్యూస్)


జి ఎం వలస మండలం, పెదమేరంగి సెంటర్ సమీపంలో గల తిరుమల సాయి హై స్కూల్ విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి బుధవారం అభినందించారు. గుమ్మలక్ష్మీపురం తన క్యాంపు కార్యాలయంలో తిరుమల సాయి హై స్కూల్ లో చదివిజవహర్ నవోదయ ప్రవేశపరీక్షలో ఎంపికైన విద్యార్థులు గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే జగదీశ్వరి క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా జగదీశ్వరి విద్యార్థులను అభినందించారు. రానున్న రోజుల్లో బాగా చదువుకొని మంచి ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తిరుమల సాయి హై స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ రౌతు వెంకటరమణ పాల్గొన్నారు.

# సచివాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే

## ఉద్యోగుల తీరుపై మండిపాటు

పార్వతీపురం రూరల్ మార్చి 26 (మేజర్ న్యూస్):

మండలంలోని శివారు పంచాయతీ అయినా డీకే పట్నం సచివాలయాన్ని తన పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆకస్మికంగా సందర్శించారు. బుధవారం ఆయన ఆడారు మినీ రిజర్వాయర్ ను సందర్శించారు మార్గమధ్యంలో గల సచివాలయాన్ని పరిశీలించగా సమయం 12 అవుతున్నప్పటికీ ఏ ఒక్క అధికారి కూడా విధులకు హాజరు కాకపోవడం చూచి ఆశ్చర్యానికి లోనయ్యారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఓటమి ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు కావస్తున్న కార్యాలయంలో ముఖ్యమంత్రి గానీ ఉపముఖ్యమంత్రి గాని ఫోటోలు లేకపోవడం చూసి ఒక విధంగా భావోద్వేగానికి లోనై సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే వెళ్లిన సమయానికి వెల్ఫేర్ అసిస్టెంట్ పి అశ్విని ఒక్కరే విధుల్లో ఉన్నారు. వాస్తవానికి సచివాలయాల ద్వారా 11 రకాల సేవలు ప్రజలకు అందించాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఏ ఒక్క అధికారి కూడా దర్శనం ఇవ్వకపోవడం విచారకరం.ఇక్కడి



ఉద్యోగులంతా నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నా రన్నారు ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారు. ఈ సచివాలయంలో ఉన్న కంప్యూటర్ కు కనెక్టివిటీ లేదని, ప్రింటర్ సదుపాయం లేదని ఆయన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడి సచివాలయం నుంచే ఉన్నతాధికారులతో మాట్లాడి గైర్హాజరు ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని చరవాణిలో సూచించారు. సచివాలయ సేవలు పూర్తిస్థాయిలో గిరిజనులకు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామ మాజీ సర్పంచ్ సాయిరాం అన్నారు అంతే కాకుండా ఏ సమయంలో ఎవరు ఉంటారో ఇప్పుడు తాళాలు వేసి వెళ్ళిపోతారో తెలియని పరిస్థితి నెలకొందని ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు మొత్తం 11 మంది ఉద్యోగులు విధులు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ఇందులో మహిళా పోలీస్ సెలవులో ఉండగా వెల్ఫేర్ ఆఫీసర్ నిండు గర్భిణీతో ఉండి విధులు హాజరయ్యారు మిగిలిన కొందరిలో నడారు గోచక్క బుధవారం డీకే పట్నంలో నలుగురు ఉండగా మరికొందరు విజయనగరం డిప్టేషన్ లో ఉన్నట్లు తెలుస్తుంది. ఇదేమైనా సచివాలయ వ్యవస్థను గాడిలో పెట్టకపోతే ప్రజలకు అందాల్సిన పాలన అందదు.

## 10 మంది మైనింగ్ కార్మికులకు డయేరియా

### డోకి శీల పీహెచ్సీలో వైద్యం



పార్వతీపురం రూరల్ మార్చి 26 (మేజర్ న్యూస్):

మండలంలోని కోరి -ములగ గ్రామాల మధ్య ఉన్న బడిదేవర కొండపై జరుగుతున్న మైనింగ్ లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు ఒక్కసారిగా డయేరియా బారిన పడ్డారు. ఎప్పట్లాగానే పనులు ముగించుకొని తమిళనాడు రాష్ట్రానికి చెందిన కార్మికులంతా మంగళవారం రాత్రి భోజనం చేసి నిద్రకు ఉపక్రమించారు. బుధవారం ఉదయం మూడు గంటల నుంచి కొందరు కార్మికులకు వాంతులు, విరోచనాలు, కడుపునొప్పి రావడంతో ఆందోళన చెందిన యాజమాన్యం వారిని డోకి సెల పిహెచ్సి కు తరలించింది. వైద్యులు ఐశ్వర్య డయేరియా బాధితులను చికిత్స అందించారు వారికి అవసరమైన సెలైన్ బాటలతో పాటు ప్రత్యేక మందులను ఇచ్చారు పరిస్థితి అదుపులోకి వచ్చేంతవరకు ఆమె దగ్గరుండి పర్యవేక్షించారు. వీరిలో 10 మంది వరకు ఉన్నట్లు తెలుస్తుంది .ఇందులో సంతోష్, శంకరు, రోషితూ, ప్రసాదు, ప్రమోదు రెడ్డి ,శేఖర్ తదితరులు ఉండగా ఒకరి పరిస్థితి మాత్రం ఆందోళనగా ఉన్నట్లు సమాచారం.

## పెదఅంకలాం పిహెచ్సీ పరిశీలన

సీతానగరం ,మార్చి26, మేజర్ న్యూస్ :

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలు మెరుగు పడేందుకు కృషి చేయాలని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. పెదంకలాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగుల ఆరోగ్య సమస్యలు,వైద్య పరీక్షలు,చికిత్సా వివరాలు రికార్డులో పరిశీలించారు.ప్రతీ ఒక్కరి ఆరోగ్య సమస్యలు స్పష్టంగా నమోదు చేయాలన్నారు.అత్యవసర సమయంలో ప్రాథమిక చికిత్సకు అవసరమైన ఇంజక్షన్లు,మందులు సిద్ధంగా ఉంచాలన్నారు.నిర్ధారణ పరీక్షలు



జరుగుతున్న విధానం,ల్యాబ్ పరికరాల పనితీరు తీరుపై ల్యాబ్ టెక్నీషియన్ ను అడిగి తెలుసుకున్నారు.మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్ల లభ్యత పరిశీలించారు.పిహెచ్సీ లో ప్రసవాలపై ఆరా తీసారు.సాధారణ ప్రసవాలు పిహెచ్సీ లో జరిగేలా కార్యాచరణ చేయాలన్నారు. పిహెచ్సీలో పవర్ బ్యాక్ అప్,బ్యాటరీ పనితీరు పై అడిగి తెలుసుకున్నారు.అనంతరం వైద్య సిబ్బంది తో సమీక్షించి ఆరోగ్య కార్యక్రమాల ప్రగతి నివేదికలను పరిశీలించారు.మాతాశిశు సేవలు నిర్ణీత సమయంలో అందేలా చూడాలన్నారు.పిల్లలకు షెడ్యూల్ ప్రకారం టీకాలు వేసి,వివరాల నమోదు పూర్తి చేయాలన్నారు. ఆరోగ్య శాఖ నిర్దేశించిన సమయానికి ఎన్సీడి సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రామాల్లో డ్రైడే కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలన్నారు.అన్ని గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని,డీహైడ్రేషన్,వడదెబ్బ జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పి. రమ్యసాయి, సూపర్వైజర్స్ వర లక్ష్మి, గోపి,వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆకతాయికి దేహశుద్ధి

పార్వతిపురం రూరల్ మార్చి 26 (మేజర్ న్యూస్):

మండలంలో ని సురేష్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులు పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఆకతాయికి తల్లితండ్రులు యువకులు కలిసి దేహ శుద్ధి చేశారు. బుధవారం సాయంత్రం ఈ సంఘటన జరగగా విషయం తెలుసుకున్న ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి రవికుమార్ పోలీసులకు సమాచారం ఇచ్చారు దీంతో రూరల్ ఎస్సై సంతోషి తన సిబ్బందిను సంఘటన జరిగిన స్థలానికి పంపించారు తల్లిదండ్రులతోపాటు యువకులు చొరవ తీసుకునే విద్యార్థులతో



అసభ్యకరంగా ప్రవర్తించిన ఆకతాయిని పట్టుకొన్నారు . పాఠశాల ముగించుకొని తిరిగి ఇంటికి వస్తున్న తమ పిల్లల పట్ల ఆకతాయి అసభ్యకరంగా ప్రవర్తిస్తూ వికల సైగల చేస్తూ రాళ్లు రువ్వుతున్నారని విద్యార్థుల తల్లితండ్రులు చెబుతున్నారు. బాలికల పట్ల ఆకతాయి అసభ్యకరంగా ప్రవర్తిస్తూ రాళ్లు రూపుతూ వెకిలి చేష్టలు చేస్తున్నట్లు తల్లితండ్రులు చెబుతున్నారు. ఏదేమైనా విద్యార్థులు పట్ల నడిరోడ్డుపై ఈ విధంగా ప్రవర్తించడం సమాజం సిగ్గుతో తలదించుకున్నట్లు అవుతుంది. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

# ‘ఆడారు’ గడ్డ పై భగీరథుడు

## ఖరీఫ్‌లో సాగునీరుకు యత్నాలు

## చిన్న మధ్య తరగతి ప్రాజెక్టుకు జీవం

## మినీ రిజర్వాయర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే



పార్వతిపురం రూరల్ , మార్చి 26 ( మేజర్ న్యూస్):

మండలంలోని అడారు గ్రామం వద్ద గల మినీ రిజర్వాయర్ ను స్థానిక ఎమ్మెల్యే విజయ్ చంద్ర సందర్శించారు. ఆడారు మినీ రిజర్వాయర్ కు సంబంధించి గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం మూలంగా మండలంలోని అనేక ఎకరాలకు సాగునీరు అందలేదని ఆరోపించారు. గతంలో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండేటప్పుడు హడారు మినీ రిజర్వాయర్కు శంకుస్థాపన పనులు జరిగాయని తర్వాత రాష్ట్రంలో సైకో పాలన రావడంతో అన్ని ప్రాజెక్టులు మూలకు చేరాయని మండిపడ్డారు. బుధవారం ఎమ్మెల్యే తన అనుచరగానంతో కలిసి సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులతో పూర్తి స్థాయిలో సందర్శించారు. ఆడారు మినీ రిజర్వాయర్ పూర్తయితే 660 హెక్టార్లకు విస్తీర్ణంలో సాగునీరు అందుతుందని, ఇందులో పార్వతీపురం మండలంలోని బుదురువాడ ,గోచక్క పంచాయతీ పరిధిలో 236 హెక్టార్లు పంట పొలాలు సస్యశ్యామలమవుతాయన్నారు. కాలువ పనులకు సంబంధించి 6.9.5 వరకు పూర్తయ్యాయని సంబంధిత అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. ఆడారు పనులను పరుగులు పెట్టిస్తానని తనవంతుగా భగీరథ ప్రయత్నం చేసి ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛను నిజం చేస్తానని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక భారీ ప్రాజెక్టులతో పాటు చిన్న మధ్య తరహా ప్రాజెక్టు నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని ఆడారు మినీ రిజర్వాయర్ విషయాన్ని సంబంధిత నీటిపారుదల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని రైతులకు భరోసా ఇచ్చారు. గత పాలకులు రైతుల డిమాండ్లను పరిగణలోకి తీసుకోకుండా ఇష్టానుసారంగా కెనాల్ నిర్మాణాలు చేయడం మూలంగా కొంతమేర సాగునీరు వృధా అవుతుందని ఈ విషయంలో కూడా ప్రభుత్వంతో చర్చిస్తానన్నారు. అంచనా విలువలను పెంచి ప్రభుత్వ మంజూరు చేసిన నిధులతో ఆడారు పనులు పూర్తి చేసి తీరుతామని, రానున్న ఖరీఫ్లో సాగునీరు అందేలా కృషి చేస్తానన్నారు. మినీ రిజర్వాయర్ పనులు పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే భగీరథ ప్రయత్నం చేయడంతో గిరిజనతో పాటు స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో అడారుగడ్డ మినీ రిజర్వాయర్కు ఎంతో ఘన చరిత్ర ఉందని పేర్కొన్నారు. నూతన అంచనా విలువలతో జరిగే పనుల్లో ఆయకట్టు పెరిగే అవకాశం కల్పిస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆ పార్టీ నాయకులు గొట్టాపు వెంకట్ నాయుడు బోను చంద్రమౌళి సాయిరాం తో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు రైతులు నీటిపారుదల శాఖ డి ఈ ఉదయ బాబుతో పాటు జేఈ హరి ఉన్నారు.

## గిరి ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించిన కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి

గుమ్మలక్ష్మీపురం, మార్చి 26 (మేజర్ న్యూస్)

గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలాల్లో గల మొండెంఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పోరండంగూడ గ్రామంలో, అలాగే తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెద్దగూడ గ్రామంలో బుధవారం గిరి ఆరోగ్య కేంద్రాలను ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసన సభ్యురాలు తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడుతూ, గిరి ఆరోగ్య కేంద్రాల సేవలను చుట్టుపక్క గ్రామల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాలు ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి




గుమ్మలక్ష్మీపురం మండలానికి రెండు అంబులెన్స్ లను ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డి.యం. హెచ్.ఓ కె.భాస్కరరావు, డిప్యూటీ డి.యం. హెచ్.ఓ కె.వి.ఎస్ పద్మావతి, వైద్యులు బుద్దేశ్వర రావు, అభిలాష్, కురుపాం ఎంపీడీవో ఉమామహేశ్వరి, గుమ్మలక్ష్మీపురం ఎంపీడీవో సాల్మన్ రాజ్, ఎమ్మార్వో ఎన్. శేఖర్, మండల పార్టీ అధ్యక్షులు కొండయ్య, సుదర్శన్ రావు, స్థానిక సర్పంచులు పత్తిక అంజలి, బిడ్డిక రాజారావు, నాయకులు కోలా రంజిత్ కుమార్, రమణమూర్తి, రంజిత్ కుమార్ నాయకో, లోకనాథం, సుబ్బలక్ష్మి, భూషణ్ రావు, భారతమ్మ, కళావతి, నరేష్, వెంకట్రావు, దాసు, ధర్మారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ పరీక్షల్లో సత్తా చాటిన

# విద్యార్థులకు అభినందనలు

మక్కువ, మార్చి 26, మేజర్ న్యూస్:-

నవోదయ పరీక్షల్లో సత్తా చాటి పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తెచ్చిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం పాయకపాడు ఎంపీపీ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు నవోదయ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటి తమ పాఠశాల గౌరవ ప్రతిష్టలను దశ దిశల చాటారని ప్రధానోపాధ్యాయులు ఎస్. గౌరీ తెలిపారు. ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న సిహెచ్ పవన్, టి. గోవర్ధన్ మంగళవారం విడుదల చేసిన నవోదయ పరీక్ష ఫలితాలలో ఉత్తీర్ణత సాధించి ఆరవ తరగతిలో ప్రవేశం పొందారని అన్నారు. నేపథ్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరీ, ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్, సంతోష్ బాబు విద్యార్థులను అభినందించారు.



## దళితుల నివాసాల సమీపంలో మృతి

# దేహాన్నిఖననం చేయడం సరైన పద్ధతేనా..

### అనంతరాయుడి పేట దళితుల ఆవేదన..

సీతానగరం మార్చి 26 మేజర్ న్యూస్ :

దళితుల నివాసాల సమీపంలో మృతి దేహాన్నిఖననం చేయడం సరైన పద్ధతేనా అని అనంతరాయుడి పేట దళితులు ఆవేదన వ్యక్తం చేస్తూ స్థానిక తాసిల్దార్ కు వినతిపత్రం అందించడం జరిగింది. అనంతరం వాళ్లు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో రంగంపేట పంచాయతీ, అనంతరాయుడుపేట గ్రామంలో పోల పైడమ్మ అనే వ్యక్తి మరణించినది. ఆమె కుటుంబీకులు, గ్రామస్తులు వారి ప్రైవేటు స్థలంలో ఖననం



చేసేందుకు వచ్చారని, అది మా దళితుల ఇళ్లకు రెండు మీటర్ల దూరంలో ఉంది. దళితులు మాకు దూరంగా ఖననం చేసుకోండి. లేదా వేరే స్థలంలో పూడ్చి పెట్టుకోండి కానీ ఇళ్లకు దగ్గరగా మంచిది కాదని చెబుతున్నప్పటికీ సదురు , గుర్రాలు మృతురాలు బంధువులు మాత్రం మా స్థలం నా ఇష్టం, ఏదైనా చేస్తాం అని గ్రామస్తులందరూ ఏకమై దౌర్జన్యంగా ఇంటి ప్రక్క రెండు మీటర్ల దూరంలో ఖననం చేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆరోపించారు ఎప్పటికైనా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు వినతిపత్రం అందించామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అనంతరాజుపేట దళితులు రాయిపల్లి సింహాచలం రాయపల్లి తౌడు రాయపల్లి గౌరీ. రాయపల్లి రాము.రాయపల్లి రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలు బోధనాభ్యసన కేంద్రాలుగా తీర్చిదిద్దాలి

### - సిడిపిఓ హైమావతి



<u>కోటబొమ్మాళి, మార్చి 26, మేజర్ న్యూస్:</u>

మండలంలో గల అన్ని అంగన్వాడీ కేంద్రాలను బోధనాభ్యసన కేంద్రాలుగా తీర్చిదిద్దాలని కోటబొమ్మాలి ఐసిడిఎస్ సిడిపిఓ చింతాడ హైమావతి అన్నారు. ఆమె బుధవారం సంతబొమ్మాలి మండలం పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె ఈ నెల 24 నుంచి 26 వరకు పోషణ్ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమం ద్వారా అభ్యసన సాధనాలు ప్రాముఖ్యత, అభ్యసన సామాగ్రి తయారు చేయడం, పిల్లల్లో వివిధ రకాల అభివృద్ధులు, పిల్లల్లో పోషకాహార ప్రాధాన్యత పై అవగాహనా కలిగించారు. అంగన్వాడీ కార్యకర్తలకు సామర్థ్యాన్ని మెరుగు పరుచటమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమన్నరు. కార్యక్రమంలో సూపర్వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తూరులో సిరిపురం జన్మదిన వేడుకలు

<u>కొత్తూరు మార్చి 26(మేజర్ న్యూస్)</u>

మండల కేంద్రమైన కొత్తూరు లో మండల బీజేపీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయం లో సిరిపురం పేరున ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అభిమానులు, నేతలు మధ్య కేక్ ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. సిరిపురం అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లా లో పార్టీ అభివృద్ధి చెందుతుందని, ఆయన ఆధ్వర్యంలో జిల్లా లో పలు నియోజవర్గాల్లో చేరికలు పుంజుకొన్నాయని మండల పార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావు అన్నారు.సంధిగ్ధం లో ఉన్న పలువురు పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని ఆయన అన్నారు. ఆ తర్వాత స్థానిక సామాజిక ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు పండ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో బూరాడ భాస్కర రావు, చోడవరపు నరసింహమూర్తి, జాన్ కటారీ, దమయంతి, మంగాదేవి, సత్య, ఈశ్వరరావు, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపాడులో అంబరాన్ని అంటిన అచ్చన్న జన్మదిన వేడుకలు

<u>టెక్కలి, మార్చి 26(మేజర్ న్యూస్)</u>

ఈరోజు సాయంత్రం శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాలి మండలం మర్రిపాడు గ్రామపంచాయతీలో సంతబొమ్మాలి మండల మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు మరియు గ్రామ సర్పంచ్ ప్రతినిధి అట్టాడ రాంప్రసాద్ గారి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు జన్మదిన వేడుకలు అత్యంత జన సమూహం మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ అచ్చం నాయుడు జనాధారణ కలిగిన నాయకుడని టెక్కలి నియోజకవర్గం అభివృద్ధి శ్రీకాకుళం జిల్లా చరిత్రను తిరగరాసే ఘనత కింజరాపు కుటుంబం ద్వారా సాధ్యమని ఆయన పుట్టినరోజు వేడుకలు మన గ్రామంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అచ్చం నాయుడు జన్మదిన వేడుకలలో చిన్నారులు అత్యధికముగా చేరి చిన్నారుల కేరింతల నడుమ జై తెలుగుదేశం జై అచ్చన్న అంటూ జరిగిన జన్మదిన వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మర్రిపాడు గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు



# సంప్రదాయ భారతీయ క్యాలెండర్‌తో.. నూతన సంవత్సరాన్ని శుభప్రదంగా ఆరంభించండి

### - భగవద్గీత కేంద్రంగా 18 నెలల క్యాలెండర్ - సైకిల్ పూర్ అగరబత్తి ఎండీ అర్జున్ గంగ

<u>విశాఖపట్నం, మార్చి 26, మేజర్ న్యూస్:</u>

సంప్రదాయ భారతీయ క్యాలెండర్‌తో నూతన సంవత్సరాన్ని శభప్రదంగా ఆరంభించడానికి భగవద్గీత కేంద్రంగా విశిష్టమైన 18 నెలల క్యాలెండర్ రూపొందించామని సైకిల్ పూర్ అగరబత్తి ఎండీ అర్జున్ గంగ తెలిపారు. ఈ అద్భుతమైన క్యాలెండర్ ద్వారా భగవద్గీతలోని జ్ఞానాన్ని ఆధునిక తరాలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. రోజువారీ జీవిత సమస్యలకు స్పష్టత, వివేకాన్ని అందించేందుకు లక్ష్యంగా రూపొందించామని తెలిపారు. ఈ ప్రత్యేక క్యాలెండర్‌లో 18 అద్భుతమైన శ్రీకృష్ణుని చిత్రాలు కలవన్నారు. ఇవి తంజావూరు, మైసూరు, మధుబని, ఫడ్, పట్టచిత్ర, రాజస్థాని సూక్ష్మచిత్ర శైలులు సహా 13 భారతీయ సంప్రదాయ చిత్రకళా శైలులను ఉపయోగించి వేయబడినవన్నారు. ఈ క్యాలెండర్ 'అంధకారంలో ప్రకాశించే' ప్రత్యేకతను కలిగి ఉందన్నారు. దీని వల్ల భక్తులు పగలు, రాత్రి కృష్ణుని దర్శించుకునే అవకాశం పొందుతారన్నారు. భగవద్గీత శాశ్వతమైన బోధనలు జెన్ జెడ్, జెన్ ఆల్ఫాతో పాటు ఈ రోజున జీవిస్తున్న ప్రతి ఒక్కరికీ అర్జునుని కాలం (5000 సంవత్సరాల క్రితం) ఎంత ప్రాముఖ్యత కలిగి ఉన్నాయో? అంతే ప్రాముఖ్యత కలిగి ఉన్నాయన్నారు. భవిష్యత్తులోనూ అవి మారవన్నారు. అయితే, ఆధునిక జీవనశైలిలో మన జీవితాల్లో భగవద్గీత లోతులను అధ్యయనం చేయడానికి సమయం కేటాయించడం సవాలుగా మారిందన్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా 18 అధ్యాయాల సారాన్ని 18 సరళమైన వాక్యాలలో దైనందిన జీవితానికి ప్రయోజనకరమైన మార్గదర్శకత్వాన్ని అందించామని తెలిపారు. శ్రీకృష్ణుని 18 అద్భుత చిత్రాలు నిత్య అందం, భక్తి, ప్రేరణకు మూలాధారంగా నిలుస్తాయని పేర్కొన్నారు. మన జీవితాల్లో వేగాన్ని తగ్గిస్తూ, భగవద్గీత పవిత్రత మన గుండెల్లో నింపగలుగుతుందనే విశ్వాసంతో ఈ ప్రత్యేక క్యాలెండర్‌ను అందించామన్నారు. ఈ భగవద్గీత క్యాలెండర్ కేవలం క్యాలెండర్ మాత్రమే కాదని, జీవించడానికి ఒక మార్గదర్శిని అన్నారు. భక్తుల కోసం దైనందిన ఆధ్యాత్మిక ప్రేరణకు cycle.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# లోతుగెడ్డ ఆధ్వర్యంలో అచ్చన్న జన్మదిన వేడుకలు

<u>కొత్తూరు మార్చి 26(మేజర్ న్యూస్)</u>

మండల పరిషత్ నేత దేశం పార్టీ నాయకులు లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ, సహకారశాఖ మరియు మార్కెటింగ్ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు మండల ప్రధానకేంద్రం కొత్తూరులో ఆయన స్వగృహం లో ఘనంగా నిర్వ హించారు. పలువురు ఎంపిటిసిలు, సర్పంచ్ లు, కార్య కర్తలు, అభిమానులు, మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండిఅధిక సంఖ్య లో మహిళలు పాల్గొన్నారు.మంత్రి అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో జిల్లా ఎంతో అభివృద్ధి చెందిందని, పేద బడుగు వర్గాల ప్రజలు సమస్యలు పరిష్కరించేందుకు ఎల్ల వేలల అందుబాటులో ఉంటారని అన్నారు.అభివృద్ధి కి మారు పేరుగా కింజరాపు కుటుంబీకులు ఉంటారని అన్నారు.జిల్లాకు ఆయన అండగా ఉంటే మనం ఆయనకు అండగా ఉండాలని ఈ సందర్భంగా లోతుగెడ్డ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మాజీ సర్పంచ్ లోతుగెడ్డ తాతాబాబు, కర్లెమ్మ సర్పంచ్ యల్ భగవాన్ దాసు నాయుడు, కోయిలాపు సంజీవరావు, దారపు రామకృష్ణ,పడాల వెంకట కృష్ణ, బిల్లింగి సంజీవరావు,బోర శ్రీరాములు, సీపాన అశోక్, వడమ శ్రీనివాసరావు, లోతుగెడ్డ రాంబాబు,పిండి రామారావు తదితరులు పాల్గొన్నారు.







# జన్మదిన వేడుకలు సాక్షిగా రెండుగా చీలిన దేశం

### మరోసారి బయటపడిన వర్గ విభేధాలు .. మండల పరిషత్ ను కైవసనికి ఇప్పటినుండే ప్రారంభమైన కసరత్తు

### చాప క్రింద నీరులా మాజీ ఎమ్మెల్యే కలమట గ్రూపు

<u>కొత్తూరు మార్చి 26(మేజర్ న్యూస్):</u>

కొత్తూరు మండలంలో అధికార తెలుగుదేశం దేశం పార్టీలో వర్గ విభేధాలు మరోసారి బయట పడ్డాయి. మండలం తెలుగుదేశం పార్టీ రెండు వర్గాలు గా చీలాగా , జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణ వర్గం కూడా చాపక్రింద నీరులా ఉండడం గమనార్హం. రాష్ట్ర వ్యవసాయ, సహకార, మరియు మార్కెటింగ్ శాఖా మంత్రి అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు మండలంలో రెండు వర్గాల వారు వేర్వేరుగా నిర్వహించారు. ఒక వర్గానికి మండల పరిషత్ ఉపాధ్యక్షులు, దేశం నేత లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు నాయకత్వం లో ఆయన కార్యాలయం లో నిర్వహించగా మరో వర్గానికి దేశం నేత మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు ఆగతముడి బైరాగి నాయుడు నాయకత్వంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఐతే ఇటీవల దేశం పార్టీలో చేరిన గోగుల వరప్రసాద్, సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు అనుచరులు, బైరాగి నాయుడు వర్గీయలతో కలసి వేడుకలు నిర్వహించడం గమనార్హం. ఈ రెండు వర్గాలు కూడ కలిసే అవకాశం కనుచూపు మేరలో కన్పించిన దాఖలాలు లేవని పార్టీ వర్గీయల సమాచారం. మరో ఏడాది చివర్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు ఈ వర్గాలు రిహార్సల్ అన్న సమాచారం. ఈసారి జరగబోయే మండల పరిషత్ ఎన్నికల్లో తులసీ వర ప్రసాదరావు అధికారం దక్కకుండా ఉండేందుకు తెలుగుదేశం పార్టీ కూటమి లో గంప గుత్త గా మండలంలో నాయకులందరు ఒక్కటైనట్లు తెలిసింది.ఇది ఇలా ఉండగా గతం లో వైసీపీ పార్టీనుండి లోతుగెడ్డ తెలుగుదేశం చేరినప్పుడు ఆయన అనుచర సర్పంచ్ లు కొంత మంది వైసీపీ లో ఉండిపోయారు. అయితే వారిని తెలుగుదేశం దేశం పార్టీలో చేర్పించడానికి లోతుగెడ్డ ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలిసింది. రెండు వర్గాలు పార్టీలో కత ఒకరి పై ఒకరు విభేదాలు సృష్టించు కొంటున్న, రెండు వర్గాలను ఒక త్రాటిపై తీసుకొని రావడానికి ఎమ్మెల్యే ఎటువంటి చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు బాహటంగా విన్పిస్తున్నాయి. ఇరు వర్గాల వారు ఎవరు ఎత్తుగడల తో వ్యవహారిస్తున్నారు. చాపక్రింద నీరులా ఉన్న మాజీ ఎమ్మెల్యే కలమట వర్గం మాత్రం రెండు పిల్లులు కోతి కథ లా పొంచి చూస్తుందని పరిశీలకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా మంత్రి అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు మండలంలో వేర్వేరుగా నిర్వహించడం పార్టీ భవిష్యత్తు ప్రస్నార్థకంగా మారనుందా అని పార్టీ వర్గీయులు భావిస్తున్నారు.





# పెద్ద పద్మాపురంలో పశువులకు వ్యాధినిరోధక టీకాలు

మెలియాపుట్టి. మార్చ్ 26. మేజర్ న్యూస్ :

పశువుల్లో వ్యాధి నిరోధక టీకాల పట్ల పశు పోషకులు అవగాహన కలిగి ఉండాలని పాతపట్నం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు అన్నారు. బుధవారం మెలియాపుట్టి మండలంలో పెద్దపద్మాపురంలో జరుగుతున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలానుగుణంగా ప్రభుత్వం చేపడుతున్న వ్యాధి నిరోధక టీకాలను పశుపోషకులు అందరూ ఉపయోగించుకోవాలన్నారు. గాలికుంటు వ్యాధి వలన రైతు ఆర్థికంగా నష్టపోతాడని అటువంటి వ్యాధి రాకుండా ముందస్తుగా ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు చెప్పారు. మండలంలో మూడు బృందాలు ఈ టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మండలంలో 13650 పశువులకు టీకాలు లక్ష్యం కాగా ఇప్పటివరకు 1286 0 పశువులకు టీకాలు వేసినట్లు చెప్పారు. నాలుగు మాసాలు దాటిన ప్రతి పశువుకు ఈ గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని చెప్పారు. నాలుగు మాసాలు దూడలకు ఒకసారి వ్యాక్సిన్ వేసి మళ్లీ నెల రోజుల తర్వాత బూస్టర్ డోసు వేయ నున్నట్లు చెప్పారు .ఇది కాకుండా నాలుగు మాసాలు దాటిన ఆడదూ డలకు బ్రూసిల్లా టీకాలు కూడా వేస్తున్నట్లు చెప్పారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి మాలతీ శ్రీధర్ , లక్ష్మీనారాయణ ,పశు వైద్య సిబ్బంది సంపత్ ,వీరమ్మ, చలపతి, గణపతి ,కే గణపతి తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాడులో వైభవంగా అచ్చన్న జన్మదిన వేడుకలు

సంతబొమ్మాలి, మర్చి 26,మేజర్ న్యూస్ :

మండలంలో మర్రిపాడు లో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు సర్పంచ్ ప్రతినిధి అట్టాడ రాంప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు జన్మదిన వేడుకలు అత్యంత జన సమూహం మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ అచ్చం నాయుడు జనాధారణ కలిగిన నాయకుడని టెక్కలి నియోజకవర్గం అభివృద్ధి శ్రీకాకుళం జిల్లా చరిత్రను తిరగరాసే ఘనత



కింజరాపు కుటుంబం ద్వారా సాధ్యమని ఆయన పుట్టినరోజు వేడుకలు మన గ్రామంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అచ్చం నాయుడు జన్మదిన వేడుకలలో చిన్నారులు అత్యధికముగా చేరి చిన్నారుల కేరింతల నడుమ జై తెలుగుదేశం జై అచ్చన్న అంటూ జరిగిన జన్మదిన వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మర్రిపాడు గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోర్టు వాహనాలు స్థానికులు అడ్డగింత



కోటబొమ్మాళి, మార్చి 26, మేజర్ న్యూస్:

స్థానిక కొత్తపేట కొండ సమీపంలో బుధవారం పోర్టు వాహనాలను స్థానిక టిప్పర్ల అసోషియేషన్ అధ్యక్షుడు మంచాల కేశవరావు ఆద్వర్యంలో అసోషియేషన్ సభ్యులు, వాహన దారులు అడ్డుకున్నారు. స్థానిక వాహనాలను పోర్టు యాజమాన్యం పక్కన పెట్టి బయట ఎక్కడనుంచో తెచ్చి వాహనాలను వినియోగించి ఇక్కడ గ్రావెల్, ఇసుక రవాణాలు చేస్తున్నాయని వారు ఆందోళన చేశారు. లక్షలాది రూపాయిలు వెచ్చించి వాహనాలు కొనుగోలు చేసి ఉంటే మాకు ఉపాధి కల్పించకుండా ఎక్కడనుంచో వాహనాలు తీసుకువచ్చి బయటవారికి ఉపాధికల్పిస్తున్నారని వారు అవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం ప్రజాప్రతినిధులకు, పోర్టు యాజమాన్యంకు చెప్పిన పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. ఇప్పటికైన స్థానిక వాహనాలు వినియోగించి ఈ ప్రాంత ప్రజలకు ఉపాధికల్పించాలని, అప్పటి వరకు గ్రావెల్, ఇసుక రవాణాలను నిలుపుదల చేయాలని అసోషియేషన్ హెచ్చరించింది.

# ఆమె జీవితం..రామకోటికి అంకితం

### సుమారు పుష్కర కాలం వ్రాసిన రామకోటి కృష్ణ కుమారి



తెర్లాం మార్చి. 26(మేజర్ న్యూస్)

మండల పరిధిలోని టెక్కలి వలస గ్రామానికి చెందిన మాడుగుల కృష్ణ కుమారి సుమారు పన్నెండేళ్ళు పాటు రామకోటి వ్రాసి ఆ శ్రీ రామునికి అంకితం చేసి ఔరా అనిపించారు 2012 ఏప్రిల్ 17 న ప్రారంభించి 2024 జనవరి 12 కి పూర్తి చేశారు. . ఈ ప్రాంతంలో నే ఎవరూ చేయలేని సాహసం చేసి అందరి మనసులను ఆకట్టుకున్నారు. మాడుగుల చిన్న బాబు సరస్వతి దంపతులకు పుట్టిన ఆమె జీవితం దన్యమైందని ఆమె నీ పలు గ్రామాల ప్రజలు హర్షం ప్రకటించారు.. ఈ సందర్భంగా ఆ గ్రామ పెద్దలు ఓలేటి జగ్గారావు అధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పుష్కర కాలం ఆమె అదే ధ్యానం తో వ్రాసిన రామకోటి పుస్తకం ఆ దేవుని సన్నదిలో ఉంచి అంకితం చేసిన ఆమె జీవితం ధన్యం కావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఆ గ్రామ పెద్దలు ఆమె వ్రాసిన రామకోటి పుస్తకం అంకితం ఇచ్చిన ఆమెను కొనియాడారు. కార్యక్రమంలో వారితో పాటు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు

## ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

### పార్టీ సభ్యత్వ కార్డు పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

సారవకోట మండలం, మార్చి 26, మేజర్న్యూస్:

ఈ రోజు అడ్డపనస పార్టీ కార్యాలయంలో పార్టీ సభ్యత్వ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పార్టీ సభ్యత్వం యొక్క విశిష్టతను పార్టీ సభ్యులకు వివరించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి సారవకోట మండలంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను కార్యక్రమాలు గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలని కోరారు.ముందుగా రాష్ట్ర మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు గారి జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన గారు మరియు సారవకోట మండలం ముఖ్య నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ , యూనిట్ ఇంచార్జలు, బూత్ ఇంచార్జిలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజనులు మూఢనమ్మకాలను విడనాడాలి

అరకులోయ, మార్చి 26, మేజర్ న్యూస్:

సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న ఈరోజుల్లో గిరిజనులు మూఢనమ్మకాలను విడనాడాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు త్రిమూర్తులు రెడ్డి,అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్,అనంతగిరి మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాస్ కోరారు.అరకులోయ మండలంలోని లోతేరు పంచాయతీ పరిధిలోకి వచ్చే డుంబ్రిగుడ మారుమూల గ్రామానికి చెందిన అడారి



డొంబు అనే గిరిజనుడిని అదే గ్రామానికి చెందిన కొంతమంది గిరిజనులు సజీవ దహనం చేసిన నేపథ్యంలో జన విజ్ఞాన వేదిక గిరిజనులకు మూఢనమ్మకాలపై అవగాహన కల్పించాలని నిర్ణయించింది.దీంతో పోలీసుల సహకారంతో లోతేరు పంచాయతీ కేంద్రంలో జన విజ్ఞాన వేదిక బుధవారం మూఢనమ్మకాలపై గిరిజనులకు, విద్యార్థులకు అవగాహన కల్పించి చైతన్యపరిచింది. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు శ్రీరాములు గిరిజన ప్రాంతంలో జరుగుతున్న చిల్లంగి,చేతబడి వంటి మూఢనమ్మకాలపై,మోసాలపై,నాటు వైద్యంపై వివిధ రకాల మ్యాజిక్ షో ద్వారా అవగాహన కల్పించారు.వ్యాధుల బారిన పడినప్పుడు ఆసుపత్రులను ఆశ్రయించాలని,గ్రామాల్లో ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కలుషిత నీటిని వినియోగించకుండా కాచి వడగట్టిన నీటిని మాత్రమే ఉపయోగించాలని, నిల్వపదార్థాలను భుజించరాదని వివరిస్తూ ఆరోగ్య సూత్రాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుబాయి కళావతి, జన విజ్ఞాన వేదిక సభ్యుడు, డిగ్రీ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ శోభన్ బడ్ నాయక్, పాస్టర్ ఇసాక్, పెసా కమిటీ ఉపాధ్యక్షుడు కిల్లో.రామన్న, గ్రామ రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు,అగ్రికల్చర్ అసిస్టెంట్ తాతబాబు, గ్రామ పెద్దలు,విద్యార్థులు పాల్గొన్నారు.

### ఘనంగా మంత్రి అచ్చం నాయుడు

# జన్మదినోత్సవ వేడుకలు

మెలియాపుట్టి. మార్చి 26. మేజర్ న్యూస్ :

రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మార్కెటింగ్,పశుసంవర్ధక శాఖ, డైరీ డెవలప్మెంట్ మరియు మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చంనాయుడు జన్మదినోత్సవ వేడుకలు మెలియాపుట్టి రాజావీదిలో మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనపాన.రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రోగులకు పండ్లు,రొట్టెలు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెలియాపుట్టి మండల సభ్యులు గూడ. ఎండయ్య , గోక మోహనరావు, ఏ .కోదండరావ్, చక్రి, మజ్జి వీరన్న, నక్కల సీతయ్య, గౌరీస్ తదితరులు పాల్గొన్నారు.అలాగే టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ సలాన మోహనరావు ఆధ్వర్యంలో మెలియాపుట్టి మూడు రోజుల జంక్షన్ వద్ద మంత్రి అచ్చం నాయుడు జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంబాల వెంకటరావు, బైరి సింగ్ లక్ష్మీనారాయణ, దినకర్, తదితరులు పాల్గొన్నారు.మండలంలో తెలుగు దేశం పార్టీలో గ్రూపుల గోల మొదలయ్యింది. అందరూ నాయకులు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు నాయకత్వాన్ని బలపరుస్తూ రెండు వర్గాలుగా విడిపోయి మంత్రి అచ్చం నాయుడు జన్మదినోత్సవ కార్యక్రమాలు నిర్వహించడంతో పలువురు పలు విధాలుగా చర్చించుకుంటున్నారు.



